# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

అనునిత్యం ప్రజల పక్షం

TELTEL12273

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్



విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో పనిచేయుటకు జిల్లా బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన యువతి యువకులు కావలెను. సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209



వరంగల్ సంపుటి : 2 సంచిక : 178 గురువారం 1 - 08 - 2024 పేజీలు : 08 వెల : 5


## జిఎస్టీ వాతలపై


# గళం విప్పిన గడ్కరీ

- జనరల్, హెల్త్ ఇన్సూరెన్స్‌లపై 18శాతం జిఎస్టీయా?
- ఇది వ్యక్తి కష్టం, ఆరోగ్యాలపై పన్ను విధించడమే
- వెంటనే దృష్టి సారించాలంటూ నిర్మలా సీతారామన్‌కు లేఖ



న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు:జిఎస్టీ వాతలపై ఇంతకాలం విపక్షాలు ప్రస్తావిస్తూ రాగా.. తొలి సారిగా అధికార పక్షంలోనూ చర్చ మొదలయ్యింది. ఈ విషయంలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తొలి సారి పెదవి విప్పారు. ఇవేమి వాతలంటూ ఆర్థికమంత్రి దృష్టికి తెచ్చే ప్రయత్నం చేశారు. పేద, మధ్య తరగతి ప్రజలు చెల్లిస్తున్న జీవిత, వైద్య బీమా ప్రీమియంలపై 18 శాతం వస్తు సేవల పన్ను జిఎస్టీని ఉపసంహరించుకోవాలని కోరుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు కేంద్ర

మిగతా 2లో...



## కేరళకు ముందే చెప్పాం

### వయనాడ్ విలయంపై అమిత్ షా కీలక వ్యాఖ్యలు

ఢిల్లీ తెలంగాణ ముచ్చట్లు : కేరళలో కొండచరియలు విరిగిపడిన ఘటనలో మృతుల సంఖ్య 185కి చేరగా, ఇంకా 225 మంది ఆచూకీ లభించలేదు. అయితే కేరళ విలయంపై రాష్ట్ర ప్రభుత్వాన్ని ముందుగానే హెచ్చరించామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. బుధవారం రాజ్యసభలో ఆయన మాట్లాడుతూ.. జులై 23నే వయనాడ్ ప్రకృతి వైపరీత్యంపై సీఎం పినరయ్ విజయన్‌కి కేంద్ర బలగాలు హెచ్చరించాయని వెల్లడించారు. అయితే కేరళ ప్రభుత్వం ముందస్తు హెచ్చరికలను

మిగతా 2లో



## బతుకమ్మ చీరల పథకంలో అవినీతే

హైదరాబాద్ తెలంగాణ ముచ్చట్లు : సభను తప్పుదోవ పట్టించటానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఇచ్చిన సమయాన్ని వినియోగించుకోవడానికి చూస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సూచన అనే ముసుగులో మోసం అనే ప్రణాళికను ప్రజల మెదళ్లలో జొప్పిస్తున్నారన్నారు. పదేళ్ల మీ పాలనలో మీ అనుభవాలు మీకు ఉన్నాయని.. ప్రజల అనుభవాలు వారికి ఉన్నాయన్నారు. మీ పాలన అనుభవాలతో ప్రజలు మాకు అధికారం ఇచ్చారన్నారు. పదేళ్ల పాలన చేసిన వారు పది నెలలు పూర్తి చేసుకొని ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారన్నారు. బతుకమ్మ చీరల పథకంలో అవినీతి జరిగిందన్నారు. నేత కార్మికులకు పని కల్పించామంటూ అబద్ధాలు చెప్పారని కేటీఆర్ అన్నారు. బతుకమ్మ చీరల డబ్బులు బకాయి పెడితే మేం చెల్లించామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. బతుకమ్మ చీరల కాంట్రాక్ట్ బినామీలకు అప్పగించారని.. సూరత్ నుంచి కిలోల చొప్పున చీరలు తెచ్చి కమీషన్ కొట్టేశారని రేవంత్ ఆరోపించారు. ఎంఎంటీఎస్‌ను విమానాశ్రయం వరకూ వేస్తామంటే అనుమతి ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. దీని వెనుక ఆర్థిక కుట్ర ఏంటో అందరికి తెలియాలన్నారు. మేమెప్పుడు మీలాగా పాతబస్తీని ఇస్తాంబుల్ చేస్తామని చెప్పలేదన్నారు. హుస్సేన్‌సాగర్ నీళ్లను కొబ్బరినీళ్లలాగా మార్చుతామనలేదని రేవంత్ ఎద్దేవా చేశారు. స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని.. టూరిజం హబ్ క్రియేట్ చేస్తామంటున్నామని తెలిపారు.

2లో



## హైదరాబాదీలకు హై అలర్ట్

### ఆగస్టులో నగరాన్ని వణికించనున్న వరుణుడు!

హైదరాబాద్ తెలంగాణ ముచ్చట్లు : భాగ్యనగరానికి వరదల ముప్పు పొంచి ఉందా? అంటే అవుననే

మిగతా 2లో...

## మహిళలు, చిన్నారుల భద్రతకు రూ.13,412 కోట్లు ఖర్చు..



ఢిల్లీ తెలంగాణ ముచ్చట్లు : దేశంలో మహిళల భద్రత కోసం వివిధ పథకాలు, కార్యక్రమాల కింద కేంద్ర ప్రభుత్వం రూ. 13,412 కోట్లు ఖర్చు చేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ లోక్ సభలో వెల్లడించారు. మహిళా భద్రతా పథకాల కింద మహిళలు, పిల్లలపై లైంగిక వేధింపుల కేసులను నిర్వహించే పరిశోధకులతో పాటు ప్రాసిక్యూటర్ల సామర్థ్యం పెంపొందించేందుకు శిక్షణ ఇచ్చే నిబంధన ఉందా?, ఏయే కార్యక్రమాలు అమలు చేస్తున్నారంటూ ఎంపీ నీరజ్ శేఖర్ అడిగిన ప్రశ్నకు బండి సంజయ్ బదులిచ్చారు. ప్రధాని మోడీ ఆదేశాల మేరకు హోంమంత్రి ఆధ్వర్యంలో మహిళలు, చిన్నారుల రక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. దానికి సంబంధించిన వివరాలను కేంద్ర మంత్రి సభలో వెల్లడించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. ఇంటర్ ఆపరేబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టమ్ కోసం రూ.3,375 కోట్లు, ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టమ్ కోసం రూ.531.24కోట్లు, స్కీం ఫర్ మోడర్నైజేషన్ ఆఫ్ ఫోరెన్సిక్‌కు రూ.280 కోట్లు, జైళ్ల ఆధునీకరణకు రూ.950కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. అలాగే

మిగతా 2లో...

## అరచేతిలో స్వర్గం చూపేలా బడ్జెట్

- అనిశ్చితి నుంచి అభివృద్ధి దిశగా పదేళ్ల పాలన
- అప్పులే కాదు.. సంపద సృష్టించి ఇచ్చాం
- కరోనాతో కొంత ఇబ్బంది పడ్డ మాట వాస్తవం
- బట్ట కాల్చి మీద వేసేలా కాంగ్రెస్ పాలన
- ద్రవ్య వినిమయ చర్చలో కెటిఆర్



హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో అరచేతిలో స్వర్గం చూపించింది.. బడ్జెట్‌లో మాత్రం మోచేతికి బెల్లం పెట్టిందని రేవంత్ రెడ్డి సర్కార్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ నిప్పులు చెరిగారు. శాసనసభలో ద్రవ్య వినిమయం బిల్లుపై చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. పదేండ్ల నాడు జూన్ 2014లో ఒక అనిశ్చిత పరిస్థితి ఉండేది. కానీ ఈ రోజు గర్వంగా చెప్పొచ్చు. సభకు ఇచ్చిన సోషియో

## జనగణన పట్టదా?

### కేంద్రాన్ని నిలదీసిన సోనియాగాంధీ



న్యూఢిల్లీ తెలంగాణ ముచ్చట్లు:దేశంలోని జనాభాను లెక్కించే ప్రక్రియ 2021లో జరగాల్సి ఉండగా, ఇంతవరకూ జనగణనను కేంద్రం చేపట్టలేదని, అసలు ఆ ఉద్దేశమే

2లో

## పంతం నెగ్గించుకున్న నాయకురాలు..




తెలంగాణ ముచ్చట్లు : సరిత తిరుపతయ్య.. ఈ పేరు ప్రస్తుతం పాలమూరు జిల్లా రాజకీయాల్లో మారుమోగుతోంది. ఆమెను పార్టీలోంచి పంపించేద్దామని ఒకరనుకుంటే.. ఆ అనుకున్న మనిషినే పార్టీ వీడి వెళ్లేలా చేశారామే.. అందుకే సరిత తిరుపతయ్య పేరు వార్తల్లో నిలుస్తోంది. ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన ఆమె గతంలో జిల్లాపరిషత్తు చైర్‌పర్సన్‌గా పనిచేశారు. గులాబీ పార్టీపై అలకతో అసెంబ్లీ ఎన్నికల ముందు

2లో

# సంపాదకీయం

## రుణ భారంతో భారత్ వికసితమయ్యేనా?

భారతదేశం దృష్టి ఇప్పుడు కేంద్ర స్థాయి నుంచి రాష్ట్రాల పైకి మళ్లింది. లోక్‌సభ ఎన్నికల్లో బిహార్, ఏపీ, ఉత్తర ప్రదేశ్, కర్ణాటక, రాజస్థాన్, హర్యానా, తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్, గుజరాత్‌లో వచ్చిన ఫలితాలు కేంద్రంలో రాజకీయ సమీకరణాలను మార్చాయి. బిహార్, ఏపీలో వచ్చిన ఫలితాల ఆధారంగానే కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేయగలిగింది. ఇతర రాష్ట్రాల్లో బీజేపీ అనుకున్న ఫలితాలను సాధించలేకపోయింది. మధ్యప్రదేశ్‌తో పాటు ఒకటి రెండు రాష్ట్రాల్లోనే గత ఎన్నికల ఫలితాలను బీజేపీ పునరావృతం చేయగలిగింది. లోక్‌సభ ఎన్నికలు జరిగిన కొద్ది రోజుల్లోనే వివిధ రాష్ట్రాల్లో 13 అసెంబ్లీ సీట్లకు జరిగిన ఉప ఎన్నికల్లో కూడా పరిస్థితిలో పెద్దగా మార్పు లేదని తేలింది. లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తరాఖండ్, హిమాచల్‌లో మొత్తం సీట్లు గెలుచుకున్న బీజేపీ అసెంబ్లీ ఉపఎన్నికల వరకు వచ్చేసరికి నాలుగు సీట్లు కోల్పోయింది. ఇక ఈ ఏడాది అక్టోబర్, నవంబర్‌లో హర్యానా, మహారాష్ట్ర, జారండ్ రాష్ట్రాలు, వచ్చే ఏడాది జరిగే ఢిల్లీ, బిహార్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గట్టి పోరాటమే జరపాల్సి ఉంటుంది. ఇప్పటి వరకూ దేశంలో ఏ ఎన్నికలు జరిగినా తానొక్కడే అన్నట్లుగా ముందుండి నిలిచి ప్రచారం చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీపైనే ఈ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాల్సిన గురుతర బాధ్యత ఉన్నది. ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీఏ కంటే 59 సీట్లు తక్కువ గెలుచుకున్న ఇండియా కూటమిలో రోజురోజుకూ ఉత్సాహం పెరుగుతున్నదనడంలో సందేహం లేదు. ఎన్డీఏ కూటమితో పోలిస్తే 1.9 శాతం మాత్రమే తక్కువ ఓట్లు గెలుచుకున్న ఇండియా కూటమి నేతలు పార్లమెంట్‌లోనూ, వెలుపలా సంఘటిత కార్యాచరణను ప్రదర్శిస్తున్నారు. తొలి సమావేశాల్లోనే ఇండియా కూటమి సంఘటితంగా రాహుల్‌గాంధీని లోక్‌సభా పక్ష నేతగా ఎన్నుకోవడం, కలిసికట్టుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగాన్ని అడ్డుకోవడం, ఇటీవల నీతిఆయోగ్ సమావేశాలను బహిష్కరించడం కీలక పరిణామాలు. ఇక ద్వితీయ సమావేశాల్లో కూడా ప్రతిపక్షాలు ఇదే దూకుడును ప్రదర్శించాయి. సమయం దొరికితే చాలు ప్రజల మధ్యకు వెళుతున్న కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీలో కొత్త ఉత్సాహం కనపడుతోంది. గతంలో అరుదుగా లోక్‌సభకు వచ్చి మాట్లాడే రాహుల్‌గాంధీ ఇప్పుడు సమయం దొరికితే చాలు సభలో ప్రతిస్పందిస్తున్నారు. తాజాగా మోదీ, అమిత్ షా, మోహన్ భాగవత్, అజిత్ దోవల్, అదానీ, అంబానీ ఈ ఆరుగురినీ ఆయన కౌరవ నేతలుగా పోల్చి వారు రచించిన పద్మవ్యూహంలో దళితులు, బీసీలు, ఆదివాసీలు, వెనుకబడిన వర్గాలు, మహిళలు, రైతులు, మధ్యతరగతి తదితరులంతా అభిమన్యుల్లా చిక్కుకున్నారని రాహుల్ అభివర్ణించడం లోక్‌సభలో సంచలనం సృష్టిం చింది. ఉద్దేశపూర్వకంగానే ఆయన బీజేపీని సంపన్నులు, అగ్రవర్ణాల అనుకూల ప్రతినిధిగా, ఇండియా కూటమిని సామాన్యుల, మధ్య తరగతి వర్గాల ప్రతినిధిగా అభివర్ణించి తమ రాజకీయ పోరును సైద్ధాంతిక పోరుగా మార్చేందుకు సమర్థంగా ప్రయత్నించారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే ఈ లోక్‌సభ ఫలితాల తర్వాత అనేకమంది దృష్టి రాహుల్‌గాంధీపై మళ్లిందనడంలో అతిశయోక్తి లేదు. రాహుల్ రెండు ప్రసంగాలకూ సోషల్ మీడియాలో అత్యంత ప్రాచుర్యం లభించింది. ఆయన ప్రసంగాలపై టీవీల్లో ప్రైమ్ టైమ్‌లో చర్చలు సాగుతున్నాయి. లోక్‌సభలో రాహుల్ లేచి నిలబడ్డప్పుడల్లా బీజేపీ నేతలు అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి కనపడుతోంది. ఒకప్పుడు నరేంద్రమోదీని ఆకాశానికెత్తిన చేతన్ భగత్ లాంటి రచయితలు కూడా రాహుల్‌గాంధీని ప్రశంసించడం మొదలుపెట్టారు. రాహుల్ వ్యక్తిత్వంలో, హావభావాల్లో, ప్రసంగాల్లో పరిపూర్ణ పరివర్తన కనపడుతోందని, ప్రజలు ఆయన చెప్పేది వింటున్నారని, బీజేపీ స్వయంకృతాపరాధాల వల్లే రాహుల్‌కు ప్రజాదరణ పెరుగుతోందని చేతన్ భగత్ విశ్లేషించారు. చేతన్ భగత్ భావిస్తున్నట్లు రాహుల్ ఇదే విధంగా సరైన ఎత్తుగడలు వేస్తే తన లక్ష్యాన్ని సాధించే అవకాశాలున్నాయి కాని అందుకు చాలా దూరం ఉన్నది. కాని ఇండియా కూటమి టేకాఫ్ మూడ్‌లో ఉందన్న విషయం స్పష్టంగా తెలుస్తోంది. ఇక 2029 వరకు జరిగే ఎన్డీఏ ప్రతి అడుగూ ఆచితూచి వేయాల్సి ఉంటుంది. ఇండియా కూటమి నేతలే కాదు, బీజేపీ నేతలు కూడా మోదీ కదలికలను ఆసక్తితో గమనిస్తున్నారని చెప్పక తప్పదు.

## బతుకమ్మ చీరల పథకంలో అవినీతే..

వైద్యం హైదరాబాద్ నగరంలో అందుబాటులోకి వచ్చేలా ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఏషియన్ గేమ్స్ నిర్వహించిన హైదరాబాద్‌లో.. స్టేడియమ్స్ అన్నీ తాగుబోతుల అడ్డాగా మారాయని రేవంత్ పేర్కొన్నారు. ఒలింపిక్స్‌లో కాంస్యం వస్తేనే వందకోట్ల మంది సంబరపడే పరిస్థితి నెలకొందన్నారు. నిఖత్ జరీన్‌కు ఉద్యోగం ఇస్తామని చెప్పి మీరు ఇవ్వలేదని రేవంత్ అన్నారు. మహ్మద్ సిరాజ్‌కు గ్రూప్1 ఉద్యోగం ఇస్తున్నామన్నారు. ఫార్మాసిటీ అని వాళ్లన్నారని.. మేం ఫార్మా విలేజ్‌లు అంటున్నామన్నారు. వేల ఎకరాల్లో ఫార్మా కంపెనీలు పెడితే ఆ ప్రాంతమంతా కలుషితమవుతుందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను వ్యవసాయానికి అనుసంధానం చేసే ప్రయత్నం చేస్తున్నామన్నారు. కేటీఆర్ 100 శాతం ఆర్టిఫీషియల్, సున్నా శాతం ఇంటెలిజెన్స్ అన్నారు. ముచ్చర్లలో గొప్ప నగరం సృష్టిస్తున్నామని రేవంత్ అన్నారు. ముచ్చర్లలో నాలుగో నగరాన్ని నిర్మిస్తున్నామని.. మన భవిష్యత్ నగరంగా ముచ్చర్ల కాబోతుందని.. మెట్రో సౌకర్యం కూడాకల్పిస్తామనిపేర్కొన్నారు. ఎన్నికల్కెపోయాయని.. ప్రతిపక్షంగా మీ పాత్ర పోషించాలని హితవు పలికారు. కేసీఆర్ చీల్చి చెండాడుతా అంటే బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ వేసుకొని వచ్చానన్నారు. అగ్రికల్చర్, ఇండస్ట్రీ, ఐటీ, ఎక్సైజ్ పాలసీలు తీసుకొస్తామని రేవంత్ పేర్కొన్నారు.

## అరచేతిలో స్వర్గం చూపేలా బడ్జెట్

ఎకానమిక్ అవుట్ లుక్‌లో తెలంగాణ గొప్ప రాష్ట్రంగా ఎదిగిందని పేర్కొన్నారు. 2022 మార్చి 15న ఇదే సభలో ప్రతిపక్ష హోదాలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన రాష్ట్రం అయినప్పటికీ ప్రతి సంవత్సరం సంపద సృష్టిస్తున్నారు. రాష్ట్రాన్ని కరోనా అతాలకుతలం చేసినప్పటికీ ఆ దాడిని తట్టుకోని ఉత్పత్తిని, సంపదను పెంచడం జరిగిందన్నారు. అక్కడ కూర్చోగానే స్వరం మారింది. అయినప్పటికీ వారు ఇచ్చిన అవుట్ లుక్‌లోనే అన్ని విషయాలు వివరంగా చెప్పారు. ఇందులో వాస్తవాలు బయటపడ్డాయని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ భారతదేశాన్ని సాదుతున్న రాష్టాల్లో ఒకటి. ఉద్యమాలతో ఉదయించిన తెలంగాణ.. ఉజ్వల తెలంగాణగా ఎదుగుతుంది. ఇందులో రెండో మాట అవసరం లేదు. ఇప్పుడు ఎన్నికలు లేవు. నాలుగున్న రేండ్ల పాటు కలిసిమెలిసి పని చేసుకోవాలి. మీకు ప్రజలు అవకాశం ఇచ్చారు. డిసెంబర్ 3న చెప్పాం.. పదేండ్లు అధికారం ఇచ్చిన ప్రజలకు రుణపడి ఉంటా మన్నాం. ప్రతిపక్ష పార్టీగా ఈ రాష్ట్ర ప్రజల బాగు కోరు తూ మీరు తీసుకునే నిర్ణయాత్మక నిర్ణయాలకు సహకా రం అందిస్తాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. మొన్న కాంగ్రెస్ సర్కార్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో.. శుష్క ప్రియాలు శూన్య హస్తాలు, గ్యారెంటీలకు టాటా.. లంకె బిందెల వేట, డిక్లరేషన్లు డీలా.. డైవర్షన్ల మేళా, హామీ పత్రాలకు పాతర.. శ్వేత పత్రాల జాతర, నిరుద్యోగుల మీద నిర్బం ధలు, జర్నలిస్టుల మీద దౌర్జన్యాలు, విమర్శస్తే కేసులు ప్రశ్నిస్తే దాడులు, నేతన్నల ఆత్మహత్యలు.. ఆటో అన్నల బలవన్మరణాలు, ఓట్లకు ముందు అభయ హస్తం.. ఓట్లు పడ్డాక శూన్య హస్తం, మేనిఫెస్టోలో అరచేతిలో స్వర్గం.. బ్జడెట్‌లో మాత్రం మోచేతికి బెల్లం, మూడు తిట్లు.. ఆరు అబద్దాలతో పొద్దున లేస్తే బట్ట కాల్చి మీద వేసే పనులు ఇందులో కనబడుతున్నాయని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగుల జీతాల విషయంలో విమర్శ కోసం విమర్శ చేయొద్దు.. మీ ప్రభుత్వంలో కూడా కొన్ని డిపార్ట్‌మెంట్‌ల ఉద్యోగులకు ఇప్పటికీ జీతాలు అందలేదని గుర్తు చేస్తూ డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ చురకలంటించారు. 2014లో రాష్ట్రం ఏర్పడిన సమయం లో మిగులు బడ్జెట్‌తో అప్పజెప్పితే అప్పులపాలు, అప్పుల కుప్ప చేశారని కాంగ్రెస్ నేతలు అనడం సరికాదు. 2014లో రెవెన్యూ సర్ ప్లస్ రూ. 369 కోట్లు. 2022-23లో రెవెన్యూ సర్‌ప్లస్ రూ. 5,944 కోట్లతో ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి అప్పజెప్పాం. ఇది వాస్తవం కాదా..? మీరు ఇటీవల ప్రవేశపెట్టిన 2024 బ్జడెట్‌లో రెవెన్యూ సర్‌ప్లస్ 297 కోట్లు. తమకు రూ. 369 కోట్లతో అప్పజెప్పితే రూ. 5944 కోట్లతో అప్పజెప్పాం. ఇది తప్పా..? అప్పుల పాలైంది అని ఎలా అంటారు. జీతాలు ఇచ్చేందుకు అప్పులు తెస్తున్నామని ఆర్థిక మంత్రి అనడం సరికాదు అని కేటీఆర్ పేర్కొన్నారు. కరోనా మహమ్మారిని విశ్వమానవాళి ఎదుర్కొంది. 2019 చివరలో కరోనా వచ్చింది. 2020 మార్చిలో హైదరాబాద్‌కు వచ్చింది. అప్పట్నుంచి రెండేండ్ల పాటు ఆర్థిక వ్యవస్థ అతలాకుతలమైంది. అందుకే అప్పటిదాకా జీతాలు చక్కగా ఇచ్చాం. ఆ తర్వాత కొంత ఆలస్యం జరిగింది అని కేటీఆర్ పేర్కొన్నారు.

## పంతం నెగ్గించుకున్న నాయకురాలు..

కాంగ్రెస్ పార్టీలో చేరి.. గద్వాల ఎమ్మెల్యే టికెట్ దక్కిం చుకున్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతిలో ఓడిపోయారు. అయినా రాష్ట్రంలో హస్తం పార్టీ అధికారంలోకి రావడంతో ఆమెకు ఏమాత్రం ప్రాధాన్యత తగ్గలేదు. కానీ అధికార పార్టీ అంటే ఇష్టపడని వారెవరుంటారు. అందుకే సిట్టింగ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. బండ్లను ఎట్టి పరిస్థితుల్లో పార్టీలో చేర్చుకోవద్దని సరిత తిరుపతయ్య అధిష్టానానికి మొరపెట్టుకున్నారు. అయినా హైకమాండ్ ఆమెకు నచ్చజెప్పే ప్రయత్నం చేసింది. చివరికి ఆమె కన్నీళ్లు సైతం పెట్టుకుంది. తనను కాదని పార్టీలో చేర్చుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని ముందే హెచ్చరించారు. అయినాసరే పార్టీ భవిష్యత్తు అవసరాల దృష్ట్యా బండ్ల చేరికకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఆయన సీఎం రేవంత్ సమక్షంలో జులై నెలలోనే కాంగ్రె స్ కండువా కప్పుకున్నారు. హైకమాండ్ పచ్చజెండా ఊపినా.. గద్వాలలో బండ్లకు సరిత తిరుపతయ్య మాత్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదట.

తగ్గని ప్రాధాన్యత..

బండ్ల చేరికతో తమ రాజకీయ భవిష్యత్తు అంధకారంలో పడుతుందని సరిత తిరపతయ్యతో పాటు ఆమె అనుచరులు ఆందోళన చెందారు. కానీ బండ్ల చేరికతో సీన్ రివర్స్ అయింది. అనుకున్నదొకటైతే అయ్యింది మరొకటి అన్నట్లు ఉండటంతో బండ్ల కాంగ్రెస్‌లో కొనసాగలేమని డిసైడ్ అయ్యారట. దీంతో తిరిగి మళ్లీ కేటీఆర్‌ను కలిసి బీఆర్ఎస్ గూటికి చేరారు. బండ్ల పార్టీలో చేరినా సరితకు ప్రయారిటీ తగ్గదని అధిష్టానం ముందే చెప్పడంతో ఆమె శాంతించారు. హైకమాండ్ నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యేకంటే సరిత తిరుపయ్యకు ప్రాధాన్యత ఇస్తుండటంతో పాటు.. ఎక్కడైనా ఆమె మాటకే విలువ ఇస్తుండటంతో బండ్ల మనస్థానం చెందారట. ప్రభుత్వంలో ఉన్న పార్టీలో ఉంటే తమ పనులు ఈజీగా అవుతాయనుకున్న బండ్లకు సరిత తిరుపతయ్య చెక్ పెట్టడంతో.. హస్తం పార్టీ కంటే బీఆర్ఎస్‌లో ఉండటమే బెటర్ అనుకుని బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తిరిగి తన సొంతగూటికి చేరారు. దీంతో ప్రస్తుతం సరిత తిరుపతయ్యతో పెట్టుకుంటే అలా ఉంటాది మరీ అని నియోజకవర్గంలో చర్చించుకుంటున్నారు.

## జీఎస్టీ వాతలపై గళం విప్పిన గడ్కరీ

రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ లేఖ రాశారు. లైఫ్, మెడికల్ ఇన్సూరెన్స్ ప్రీమియంలపై 18 శాతం జిఎస్‌టిని తగ్గించాలని ఆ లేఖలో కోరారు. ఆరోగ్య, జీవిత బీమా పాలసీలపై పన్ను విధించడం అంటే.. ఒక వ్యక్తి కష్టం, అనారోగ్యం పై పన్ను విధించినట్లేనని తెలిపారు. అదే విధంగా వైద్య బీమా ప్రీమియం రంగంపై 18 శాతం జిఎస్‌టి తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపే అవకాశం ఉందన్నారు. జీవిత, వైద్య బీమా ప్రీమియంపై జీఎస్టీ చెల్లించడం సీనియర్ సిటిజన్లకు పెద్ద సవాలుతో కూడుకున్నదని తెలిపారు. ఈ అంశంపై పునరాలోచించుకోవాలని విజ్ఞప్తి చేశారు. బీమా పరిశ్రమకు సంబంధించిన సమస్యలపై నాగ్‌పూర్ డివిజనల్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ తనకు మెమొరాండం సమర్పించిందని లేఖలో పేర్కొన్నారు. కాగా... ఆరోగ్య బీమా ప్రీమియంలపై జీఎస్టీని పునపరిశీలించాలని నిర్మలా సీతారామన్‌కు గతంలో పలు మార్లు అభ్యర్థనలు వచ్చాయి. వ్యక్తిగత ఆరోగ్య పాలసీలపై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించాలని ఈ ఏడాది జూన్‌లో కాన్ఫెడరేషన్ ఆఫ్ జనరల్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సామాజిక భద్రతకు కొలమానంగా ఈ పాలసీలను కొనుగోలు చేసేలా ప్రజలను ప్రోత్సహించడంలో మీరు చేసే తగ్గింపు సహాయపడుతుందని నాన్-లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్ల సంఘం తెలిపింది. పెరిగిన పన్నుల రీత్యా గత 5 సంవత్సరాలలో ఆరోగ్య బీమా ప్రీమియం దాదాపు రెండింతలు పెరిగిందని.. దీంతో పాలసీలు తీసుకునే వారి సంఖ్య గణనీయంగా పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేసింది. కొంతమంది ఆరోగ్య బీమా పాలసీలు తీసుకున్నా మళ్లీ రెన్యువల్ చేసుకోవడం లేదని.. రెన్యువల్ చేసుకున్న వారు 65 నుంచి 75 శాతం వరకే ఉంటుందని పేర్కొంది. బీమా ప్రీమియంలను తరచుగా పెంచడం, ఎక్కువ జీఎస్టీ రేటు కారణంగా చాలా మంది పాలసీదారులు ప్రీమియం చెల్లించలేకపోతు న్నారని సంఘం పేర్కొంది.

## మహిళలు, చిన్నారుల భద్రతకు రూ.13,412కోట్లు ఖర్చు..

రాష్ట్రాల సైన్స్ ఫోరెన్సిక్ లాబరేటరీల పటిష్టత కోసం రూ.106.75కోట్లు, సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీలు, ఫోరెన్సిక్ డేటా సెంటర్, 6 సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీల ఆధునికీకరణకు మరో రూ.354.25కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే సేఫ్ సిటీ ప్రాజెక్టు కోసం రూ.2,840కోట్లు, మహిళలకు శిక్షణ, సామర్థ్యం పెంపు కోసం రూ.76.5కోట్లు, పేద ఖైదీల కోసం రూ.60కోట్లు, మానవ అక్రమ రవాణా నిరోధక(యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్) యూనిట్ కోసం రూ.113.76కోట్లు, మహిళా హెల్ప్ డెస్కులకు రూ.164.2 కోట్లు, చండీగడ్‌లో డీఎన్ఏ ల్యాబ్ ఏర్పాటుకు రూ.42.84 కోట్లు, మహిళలు, చిన్నారులపై సైబర్ నేరాల నియంత్రణకు రూ.224.76కోట్లు, సెంట్రల్ విక్టిమ్ కాంపోజిషన్ ఫండ్ కోసం రూ.200కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించారు. ఢిల్లీ పోలీస్ స్కీమ్ ఫర్ ప్రొవైడింగ్ ఫెసిలిటీ ఆఫ్ సోషల్ వర్కర్స్ , కౌన్సిలర్స్, న్యూ బిల్డింగ్ ఫర్ విమెన్ సెంట్రిక్ ఫెసిలిటీస్, స్పెషల్ నీడ్స్ ఫర్ విమెన్ అండ్ చిల్డ్రన్ కోసం రూ.38.8కోట్లు, మంత్రి బండి సంజయ్ వివరించారు.

## హైదరాబాదీలకు హైఅలర్ట్.. ఆగస్టులో నగరాన్ని వణికించనున్న వరుణుడు!

అంటున్నారు వాతావరణ శాఖ అధికారులు. జులైలో భారీ వర్షాలతో అల్లాడిన హైదరాబాద్ వాసులకు మరో గండం పొంచి ఉందని హెచ్చరిస్తున్నారు. ఆగస్టు నెలలో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదవుతుందని ఐఎండీ అధికారులు బుధవారం తెలిపారు. ముఖ్యంగా ఆగస్టు చివరిలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వారు అంచనా వేస్తున్నారు. ఆగస్టు 15 నుంచి 30 మధ్యకాలంలో రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదవుతుందని అంచనా వేశారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. భారీ వర్షాల కారణంగా అసిఫాబాద్‌లో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. ఇప్పటివరకు హైదరాబాద్‌లో 282.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అంటే సాధారణం (280.7 మిల్లీమీటర్ల) కంటే స్వల్పంగా ఎక్కువ వర్షపాతం నమోదైందన్నమాట. తెలంగాణ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ డేటా ప్రకారం జూన్ మొదటి రెండు వారాల్లో భారీ వర్షాలు కురిశాయి. జూన్ చివరి వారంలో అధిక వర్షపాతం నమోదైంది. జులైలో సాధారణం నుంచి మోస్తరు వర్షాలు కురిశాయి. జులై చివరివారంలో లోటు వర్షపాతం నమోదైంది.

## కేరళకు ముందే చెప్పాం.. వయనాడ్ విలయంపై అమిత్ షా కీలక వ్యాఖ్యలు

పట్టించుకోలేదని, జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం బెటాలియన్‌ల రాకతో కూడా అప్రమత్తం కాలేదని విమర్శించారు. ఈ విషాద ఘటన తరుణంలో మోదీ ప్రభుత్వం కేరళ సర్కార్‌తోపాటు రాష్ట్ర ప్రజలకు అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందజేస్తామని పేర్కొన్నారు. కొండచరియలు విరిగిపడే ఏడు రోజుల ముందే జులై 30న రాష్ట్రానికి ముందస్తు హెచ్చరికలు జారీ చేశామని, జులై 24న మరో హెచ్చరిక పంపినట్లు షా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యంతోనే భారీగా ప్రాణ నష్టం జరిగిందని ఆయన ఆరోపించారు. అప్పటికే 9 ఎన్డీఆర్ఎఫ్ బృందాలను కేరళకు పంపినట్లు వివరించారు. అయితే కేంద్రం ముందస్తు హెచ్చరికలతో ఒడిశా, గుజరాత్ సహా పలు రాష్ట్రాలు అప్రమత్తమయ్యాయని, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్న వెంటనే కేరళ ప్రభుత్వం అప్రమత్తమై చర్యలు తీసుకుంటే ప్రాణ నష్టం తగ్గేదని తెలిపారు. అయితే ఇప్పటివరకు 185 మృతదేహాలను వెలికితీసినట్టు కేంద్ర హోం వ్యవహారాల సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ చెప్పారు.

## జనగణన పట్టదా?.. కేంద్రాన్ని నిలదీసిన సోనియాగాంధీ

ఉన్నట్టు కనిపించడం లేదని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ అన్నారు. జనాభాలెక్కల సేకరణలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యంతో దేశంలో ఇతమిత్థమైన జనాభా ఎంతో తెలియకుండా పోతుందన్నారు. దీనితో పాటు జాతీయ ఆహార భద్రతా చట్టం కింద 12 కోట్ల మంది, ముఖ్యంగా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల వారు ఎలాంటి ప్రయోజనాలకు నోచుకోరని అన్నారు. న్యూఢిల్లీలో బుధవారంనాడు జరిగిన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో సోనియాగాంధీ మాట్లాడుతూ, 2021లో జనాభాలెక్కల సేకరణ జరగాల్సి ఉన్నప్పటికీ అలాంటి ఉద్దేశం ప్రభుత్వానికి లేదని చాలా స్పష్టంగా తెలుస్తోందన్నారు. తద్వారా దేశ జనాభా ఎంతనేది తెలియకుండా పోతుందని, దీనివల్ల జాతీయ ఆహార భద్రతా చట్టం-2013 కింద ఎస్సీ, ఎస్టీలతో సహా 12 కోట్ల మందికి ఎలాంటి లబ్ధి చేకూరదన్నారు.

వయనాడ్ మృతులకు సంతాపం

వయనాడ్ విలయంలో ప్రాణాలు కోల్పోయిన బాధితుల కుటుంబాలకు సోనియాగాంధీ సంతాపం తెలిపారు. ఇది హృదయ విదారక ఘటన అని, ఆ రాష్ట్రంలోని మన మిత్రులంతా బాధితులకు సాయం అందిస్తున్నారని చెప్పారు. దేశంలోని ఇతర ప్రాంతాల్లోనూ వరద బాధితులకు సానుభూతి తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలతో పాటు, నిర్వహణాలోపాలతో వరుస రైలు ప్రమాదాల్లో అనేక మంది మృత్యువాత పడుతున్నారని, బాధిత కుటుంబాల పరిస్థితి తమను కలిచివేస్తోందని అన్నారు.

## గన్‌పార్క్ వద్ద ఉద్రిక్తత... సీఎం డౌన్ డౌన్ అంటూ

పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం నేతలు యత్నిం చారు. అసెంబ్లీ వద్దకు చేరుకున్న వారిని పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేశారు. దీంతో అక్కడ హైటెన్షన్ వాతావరణం నెలకొంది. రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారం గానికి కనీసం 30శాంత నిధులు కేటాయించాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్స్ విడుదల చేయాలన్నారు. విద్యా శాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. జాబ్ క్యాలెం డర్‌ను తక్షణమే రూపొందించి, ఉద్యోగాల ఖాళీలపై శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. ప్రభుత్వ వైద్యశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేశారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# పెంటపాడు ను ఆదర్శంగా తీసుకోవాలి

## - ఎమ్మెల్యే బొలి శెట్టి



తాడేపల్లి గూడెం, తెలంగాణ ముచ్చట్లు : దాతల సహకారంతో గ్రామాలను ఏ విధంగా అభివృద్ధి పరుచుకోవాలనేదానికి పెంటపాడు గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలని శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు బుధవారం దాతల సహకారంతో కొనుగోలు చేసిన పారిశుధ్య ట్రాక్టర్ ను ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రారంభింపచేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గ్రామ సర్పంచ్ తాడేపల్లి సూర్య కళ, కిలపర్తి వెంకట్రావు, దాసరి అప్పన్న, కొవ్వూరి ప్రసాద్ రెడ్డి, ద్వారంపూడి వేణు రెడ్డి, దాసరి కృష్ణవేణి, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా బొలిశెట్టి మాట్లాడుతూ అన్ని పనులు ప్రభుత్వమే చేయాలని లక్ష్యంగా కాకుండా దాతల సహకారంతో ట్రాక్టర్ ను కొనుగోలు చేసి పారిశుధ్యానికి ఉపయోగించడానికి పెట్టడం ఎంతో అభినందనీయమని తెలిపారు.. మండల ప్రతి గ్రామం పెంటపాడును ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి ట్రాక్టర్ ప్రారంభించారు.

# పర్యావరణాన్ని కాపాడటానికి ప్రతి ఒక్కరూ మొక్కలునాటి సంరక్షించాలి !



తాడేపల్లిగూడెం, తెలంగాణ ముచ్చట్లు : ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలని సి.డబ్ల్యూ.సి. గోడౌన్ అసిస్టెంట్ మేనేజర్ ప్రతాప్ కుమార్ విజ్ఞప్తి చేశారు. సి.డబ్ల్యూ.సి. గోడౌన్స్ లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో నల్లజర్ల రోడ్డులోని సి.డబ్ల్యూ.సి. గోడౌన్ ప్రహరీ గోడ పొడవునా మొక్కలు నాటే కార్యక్రమం బుధవారం చేపట్టారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న అసిస్టెంట్ మేనేజర్ ప్రతాప్ కుమార్ వేప మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించి పెంచాలని సూచించారు. ఎ.ఐ.టి.యు.సి. రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ మాట్లాడుతూ పట్టణంలో పురపాలక సంఘం చేపట్టిన రోడ్ల సుందరీకరణలో భాగంగా కమీషనర్ సూచన మేరకు సి.డబ్ల్యు.సి. గోడౌన్స్ వద్ద జట్టు కార్మికులు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం అభినందనీయం అన్నారు. మొత్తం ప్రహరీగోడ పొడవునా వేప గానుగ రకాల మొక్కలు నలభై వరకూ నాటడం జరుగుతుందని సోమసుందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గోడౌన్ సూపరింటెండెంట్ శివ సాయికుమార్ , ఎ.ఐ.టి.యు.సి. ఏరియా కమిటీ కార్యదర్శి , ఓసూరి వీర్రాజు , మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు , భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ , సి.డబ్ల్యూ.సి. గోడౌన్స్ లేబర్ యూనియన్ నాయకులు గోకా నాగరాజు , తాడేపల్లి వెంకటేష్ , కటారి సుబ్బారావు , చిర్ల వెంకటరెడ్డి , గాది అంజిబాబు , ఆసరపల్లి రామకృష్ణ , ఘంటా సింహాచలం , జట్టు కార్మికులు పాల్గొన్నారు.

# ఉమ్మడి నాయకుల చిత్రపటాల ఆవిష్కరణ



తాడేపల్లి గూడెం, తెలంగాణ ముచ్చట్లు : 20 వ వార్డు సచివాలయములో దేశప్రధాని నరేంద్ర మోడీ , ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్,తాడేపల్లిగూడెం శాసన సభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ల చిత్ర పటాలను ఆవిష్కరించారు.

# డిగ్రీ కళాశాలల సమస్యలు పరిష్కరించాలి!




తాడేపల్లి గూడెం, తెలంగాణ ముచ్చట్లు : పిడిఎస్ఓ రాష్ట్ర పిలుపులో భాగంగా డిగ్రీ కళాశాల సమస్యలు పరిష్కరించాలని పిడిఎస్ఓ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెంటపాడు నందుగల గోయంక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఆందోళన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి ఎస్. మోహన్ మాట్లాడుతూ ప్రధానంగా రాష్ట్రంలో డిగ్రీ కళాశాలలు కనీస మౌలిక సదుపాయాలు కూడా లేక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయి. ఎన్నో ఏళ్లగా రెగ్యులర్ అధ్యాపకుల నియామకం లేక ఔట్సోర్సింగ్, గెస్ట్, కాంట్రాక్టు లెక్చరర్ల తోటి కాలేజీలు నడుస్తున్నాయి. కనుక రాష్ట్రంలో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులన్నిటిని భర్తీ చేయాలి. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్పులను వెంటనే విడుదల చేయాలని విద్యార్థులకు ఎటువంటి మినహాయింపులు నిబంధనలు లేకుండా విద్యార్థులందరికీ ఫీజు రీఎంబర్స్మెంట్, స్కాలర్షిప్ లు వర్తింప చేయాలి, ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీల ఫీజుల దోపిడీని అరికట్టాలి, పెరిగిన బస్ పాస్ చార్జీలను తగ్గించాలని, డిగ్రీలో ప్రవేశపెట్టిన నాలుగు సంవత్సరాల డిగ్రీ పద్ధతిని మల్టీ ఎంట్రన్స్ మల్టీ ఎగ్జిట్ విధానాన్ని రద్దు చేయాలని, విద్యార్థులకు అనుగుణంగా డిగ్రీ కళాశాల లు మండల కేంద్రాలలో నిర్మించాలని డిమాండ్ చేశారు. గంగరాజు, క్రిస్టియన్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# నరసాపురం బార్ అధ్యక్షులు గా చేగొండి బాలాజీ



నరసాపురం,తెలంగాణ ముచ్చట్లు : నరసాపురం బార్ అసోసియేషన్ న్యాయవాదులు సంఘం అధ్యక్షులు గా చేగొండి మోహన బాలాజీ, ప్రధాన కార్యదర్శి గా రంపా వుల్లాజీ ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి, సీనియర్ న్యాయవాది నల్లమిల్లి జోసెఫ్ తెలిపారు. నరసాపురం న్యాయవాదుల సంఘం కార్యవర్గ ఎన్నికలు బుధవారం నాడు కోర్టు ప్రాంగణంలో నిర్వహించారు..అలాగే బుధవారం నాటి ఎన్నికల్లో గ్రంథాలయ కార్యదర్శి గా నారిన శ్రీనివాసరావు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల కార్యదర్శి గా మేడిది శ్రీమంత్, మహిళా ప్రతినిధి గా బొడ్డు ప్రగతి ఎన్నికయ్యారని ఆయన వివరించారు. న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడిగా కొత్తపల్లి రమేష్, కోశాధికారి గా పూరిళ్ళ శ్రీనివాస్,సహాయ కార్యదర్శి గా కురెళ్ళ సోమ శేఖర్,కార్యవర్గ సభ్యులు గా ఓసూరి జ్యోతి మాంగళ్య, తోట రాజ్య సూర్య లక్ష్మీ,కుంచే దుర్గా భవాని గోపిరెడ్డి మణి,కురెళ్ళ అన్నపూర్ణ, కె.ఎల్.ఎస్. ఎస్. నాగ శిరీష, ఎం.కాశీనాథ్ లు గతంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అని జోసెఫ్ తెలిపారు ఎన్నికల నిర్వహణ లో న్యాయవాది గొట్టుముక్కల అశీష్ వర్మ కూడా తోడ్పడ్డారు అని తెలిపారు.ఇది ఇలా ఉండగా మాజీ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వారినందరిని అబినందిచారు

# గరుడ ఏరోస్పేస్ అవగాహన ఒప్పందం (మేమొరాండం అఫ్ అండర్స్టాండింగ్) పై సంతకం




భీమవరం, తెలంగాణ ముచ్చట్లు : డాక్టర్ బి.వీ. రాజు ఫౌండేషన్, విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ, భీమవరం వారి విష్ణు ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ, గరుడ ఏరోస్పేస్ సంస్థ తో అవగాహన ఒప్పందం (మేమొరాండం అఫ్ అండర్స్టాండింగ్) పై సంతకం చేశాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మంగం వేణు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ ఒప్పందం ప్రధాన లక్ష్యం సురక్షితమైన డ్రోన్ కార్యకలాపాలను ప్రారంభించి మరియు భారతదేశంలో డ్రోన్-ఆధారిత అప్లికేషన్ల వృద్ధికి తోడ్పడే సాంకేతిక పరిష్కారాల అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడం అని తెలియజేసారు. ఇప్పటికే తమ కళాశాల లోని డిపార్ట్మెంట్ అఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ నందు 2019వ సంవత్సరంలో డ్రోన్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ను ప్రారంభించామని, ఈ సెంటర్ అఫ్ ఎక్సలెన్స్ నందు ట్రైనింగ్ పొందిన విద్యార్థులు దేశం లోని వివిధ ప్రముఖ కళాశాలలో జరిగిన 20 కి పైగా డ్రోన్ రేసింగ్ మరియు ఇన్నోవేషన్ కాంపిటిషన్స్ లో విజయం సాధించారని తెలియజేసారు. ఈ సందర్భంగా డ్రోన్ సెంటర్ అఫ్ ఎక్సలెన్స్ు కోఆర్డినేటర్ డాక్టర్ రంగారావు మాట్లాడుతూ ఇటీవల కాలంలో నిర్వహించబడిన స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ - 2023 నందు దేశంలోనే ప్రధమ స్థానాన్ని కైవసం చేసుకొని నగదు బహుమతిని సాధించారని, మరియు ఈ సెంటర్ అఫ్ ఎక్సలెన్స్ు లోని విద్యార్థులు రెండు స్టార్టప్ లని నెలకొల్పి విజయవంతంగా నడుపుతున్నారని తెలియజేసారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం. శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఇలాంటి అద్భుతమైన డ్రోన్ సెంటర్ ఒక ప్రైవేట్ కళాశాల లో నెలకొల్పి, విజయవంతంగా నడిపించడం తమకు ఎంతగానో గర్వకారణం గా వున్నదని తెలియజేసారు. రాష్ట్రంలో ని ధాన్యాగారంగా పిలవబడే గోదావరి జిల్లాలలో ఈ డ్రోన్ సెంటర్ ని నెలకొలపడం వలన ఈ ప్రాంతం లోని రైతులకు అందుబాటులో ఎంతగానో ఉపయోగపడుతూ ఉందని అన్నారు. ఈ సందర్భంగా %జుజుజు-ూుణ% ప్రొఫెసర్ కే శ్రీనివాస్, వివిధ విభాగాల అధిపతులు, బోధన మరియు బోధనేతర సిబ్బంది అభినందనలు తెలియజేసారు.

# నిడదవోలు గ్రామదేవతకు చీర సారె సమర్పించిన మంత్రి కందుల దుర్గేశ్



నిడదవోలు, తెలంగాణ ముచ్చట్లు : తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న కోటసత్తెమ్మ అమ్మవారి దేవస్థానం నందు బుధవారం ఆషాఢ మాసం సందర్భముగా నిడదవోలు గ్రామ దేవత నాంగల్య దేవి అమ్మవారికి చీర - సారే" నిడదవోలు గణపతి సెంటర్ నుండి బయలుదేరి అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమం లో కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర టూరిజం, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ , ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ చైర్మన్ దేవులపల్లి రవి శంకర్ ,ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ ఎస్ .వి. కె.ఎ.శర్మ , ధర్మకర్తల మండలి సభ్యులు ఆలయ సిబ్బంది,సహాయ కమీషనర్ కార్యనిర్వాహణాధికారి వి. హరి సూర్య ప్రకాష్ తెలిపారు.

# ప్రజా భాగస్వామ్యంతో గ్రామాల అభివృద్ధి.. బొలిశెట్టి



తాడేపల్లిగూడెం, తెలంగాణ ముచ్చట్లు : ప్రభుత్వంలో నిధుల కొరత కారణంగా గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికి ప్రజలందరూ సహకరించాలని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. పెంటపాడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం పంచాయతీలు, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్, 14వ ఆర్థిక సంఘం నిధులు దారి మళ్లించడం గ్రామపంచాయతీల పాలిట శాపమైందన్నారు. పంచాయతీలో నిధులు లేక కనీస సౌకర్యాలు కల్పించలేక గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు దిష్టిబొమ్మలుగా మార్చిన ఘనత జగన్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా గ్రామాభివృద్ధికి ఎవరు ముందుకు వచ్చిన ప్రజలందరిని భాగస్వాములను చేసి తాను కూడా భాగస్వామిని అవుతానని సొంత నిధులతో కొంతైనా అభివృద్ధి చేద్దామని తనకు సహకరించాలని ప్రజాప్రతినిధులను కోరారు. అధికారులందరూ కనీస అవసరాలు అయిన త్రాగునీరు, రోడ్లు వంటి అంశాలపై ముందు దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు తమ సమస్యలను వివరించగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తాను శాసనసభ్యుడైన తర్వాత అందరూ మంత్రుల చుట్టూ తిరిగితే తాను మాత్రం అధికారుల చుట్టూ తిరిగి ఇప్పటికే 20 కోట్ల వరకు నిధులు మంజూరు చేయించానని తెలిపారు. హౌసింగ్ అధికారులపై ఆయన మండిపడ్డారు. గత ప్రభుత్వంలో మండలంలో ఏర్పాటు చేసిన 26 లేఅవుట్లలో జగనన్న కాలనీల పేరుతో స్థలాలు అందించి కనీస సౌకర్యాలను కల్పించకుండా ఏం చేశారని ఆయన నిలదీశారు. అధికారులందరూ స్వలాభం చూసుకోకుండా పనిచేయాలంటే ఇక్కడ పని చేయవచ్చునని లేదంటే ఇక్కడి నుంచి వెళ్ళిపోవచ్చు అని అన్నారు. ఎస్ ఈ బి డిపార్ట్మెంట్ ను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పనితీరును మెరుగుపరుచుకోవాలని సూచించారు. గంజాయి విచ్చలవిడిగా లభ్యమవుతున్న నేపథ్యంలో కేసులు నమోదు చేసి చేతులు దులుపుకు పోకుండా పూర్తిస్థాయి విచారణ జరిపి అమ్మిన వారిని గుర్తించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మీ అలసత్వం వల్ల యువకుల ప్రాణాలు సైతం బలవుతున్నాయని దీనికి పెంటపాడు లో జరిగిన ప్రమాదమే ఉదాహరణగా చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ,దాసరి హైమావతి, ఇన్చార్జి ఎమ్మార్వో యూ వెంకటేశ్వర్లు, ఎండిఓ బాలాజీ, జడ్పిటిసి ఉప్పులూరు వరలక్ష్మి, ఎంఈఓ ఎం శ్రీనివాస్ ఏవో పార్థసారథి, ఎలక్ట్రికల్ ఏఈ పెద్దరాజు,తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

## - ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి





**రాజేంద్రనగర్, తెలంగాణ ముచ్చట్లు :** మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈరోజు మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ ఏఐటియుసి రాష్ట్ర కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది. మధ్యాన భోజన కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కనీస వేతనం రూ.10 వేలు ఇస్తామని మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది. కాగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీఇచ్చారు. దాన్ని అమలు చేయాలి. రాష్ట్రంలో మధ్యాహ్న భోజనాన్ని హరే కృష్ణ హరే రామ కు కొడంగల్ నియోజకవర్గం లో పైలట్ ప్రాజెక్టుగా ప్రకటించడం జరిగింది.ఇలాంటి నిర్ణయం తో కార్మికుల పొట్ట కోటడానికే అన్నారు.రంగారెడ్డి జిల్లాలోని ఏడు మండలాలను అక్షయపాత్రకు ఇవ్వాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి. కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఈరోజు అని సమస్యల మీద చలో అసెంబ్లీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మరియు కార్మికులను అక్రమంగా అరెస్టు చేసి చంద్రాయన్ గుట్ట పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు పెట్టిన కార్మిక సమస్యలు పరిష్కారం చేసేంతవరకు ఎఐటియుసి ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని ఈ ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నామని అన్నారు.

# రేషన్ కార్డులు లేని కొత్త కుటుంబాలకు కూడా వరద పరిహారాన్ని ఇవ్వండి

## సి.పి.ఎం,పార్టీ మండల కమిటీ డిమాండ్

**వి.ఆర్.పురం, తెలంగాణ ముచ్చట్లు :** వరదల్లో అన్నీ కుటుంబాలు వరదబారినపడి నానాఅవస్థలు,ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,రాష్ట్ర ప్రభుత్వం,ఇప్పుడుతక్షణ సహాయం క్రింద 3000/- వేల రూపాయలను పంపిణీ చేస్తున్నదని అట్టిపంపిణీ విషయంలో అందరికీ న్యాయం జరిగేలా!చూడాలని,ఎం.పి.పి, కారం లక్ష్మి, సి.పి.ఎం,పార్టీ వి.ఆర్. పురం,మండలకమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.బుధవారం, ఆపార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఒక ప్రకటనను విడుదల చేసింది.ఈసందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పూనెం సత్యనారాయణ,మాట్లాడుతూ ప్రస్తుతం అధికారులు గ్రామాలలో వరద బాధిత కుటుంబాలకు 3000/- మూడువేల రూపాయలు పంపిణీకి శ్రీకారంచుట్టారని అయితే రేషన్ కార్డుల ప్రాదిపదికిన ఇస్తున్నారని వారికి ఇస్తూనే ఇటీవల కొంత కాలంగా పెళ్లిళ్లయి కుటుంబాలుగా! ఉన్నటువంటి వారికి కూడా ఈవరదల కారణంగా ఇబ్బందులు ఎదుర్కున్నారని వారికి రేషన్ కార్డులు లేవని అందుకని వారిని కూడా వరద బాదిత కుటుంబాలుగా గుర్తించి వారికి ప్రభుత్వం తక్షణ సహాయం 3000/-వేల రూపాయలను ఇప్పుడే పంపిణీ చేయాలని,వారు డిమాండ్ చేశారు. వారికి తర్వాత ఇస్తామని చెప్పటంఅంటే అది సాధ్యపడదని వారికి కూడా వెంటనే వీరితోపాటు 3000/- వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో చిన్నమట్టపల్లి,ఎం.పీ.టీ.సీ, పూనెం ప్రదీప్ కుమార్,సి.పి.ఎం, పార్టీ మండల కార్యదర్శి సోయం చినబాబు,నాయకులు పంకు సత్తిబాబు,వడ్లాది రమేష్, గుండెపూడి లక్ష్మణరావు, తోడంరాజు, ఆత్మకూరి కాంతారావు, తుర్రంబాబూరావు, కారం సత్తిబాబు,కారం సుందరయ్య, ఆసు




లక్ష్మయ్య, సుబ్బారావు,కుక్కునూరు నాగరాజు,తదితరులు ఉన్నారు.

# కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలు, పోటీల నిర్వహణ పై కసరత్తు



**ఖమ్మం, తెలంగాణ ముచ్చట్లు :** కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలు, పోటీల నిర్వహణ పై ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశము బుధవారం నిర్వహించింది. మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండల కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలు ఆగస్టు నెల 20వ తేదీ లోపు నిర్వహించాలని తీర్మానించారు. అదేవిధంగా త్వరలోనే మండల, నియోజకవర్గ, జిల్లాస్థాయి కబడ్డీ పోటీల నిర్వహించాలని అందుకు అనుగుణంగా ఇప్పటి నుంచే నిర్వహణ ఏర్పాట్ల పై దృష్టి సారించాలని నిర్ణయించారు. అలాగే రాష్ట్రస్థాయి మహిళల కబడ్డీ పోటీలు కూడా ఖమ్మం వేదికగా నిర్వహించాలని తీర్మానించారు. అసోసియేషన్ బలోపేతం అవ్వడం ద్వారా కబడ్డీ క్రీడను మరింత వెలుగులోకి తీసుకుని రావొచ్చని సభ్యులు నిర్ణయించారు. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కటికల కృష్ణ ఫర్ బాబు, సామినేని హరిప్రసాద్ , మోతారపు సుధాకర్ , పిచ్చయ్య , మేకల మల్లిబాబు, నాగార్జున రెడ్డి , అయితం రాజు డాక్టర్ సుధాకర్ , ప్రసాద్ రావు, వెల్లంకి స్వామి, మోదుగు మోహన్ రావు, సిహెచ్. సుధాకర్ , వి. సత్యనారాయణ , కె. లాలయ్య మల్లేష్ , చిలకా రాములు తదితరులు పాల్గొన్నారు.

# వరద సహాయం పై స్పందించిన ప్రభుత్వం - ఫలితమిచ్చిన ధర్నా



**కుక్కునూరు, తెలంగాణ ముచ్చట్లు, జూలై 31 :** వేలేరుపాడు మండలంలో గోదావరి వరదల కారణంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పరిహారం 3000 రూపాయలు, గోదావరి వరదలు చుట్టుముట్టిన, మండలంలోని కొన్ని గ్రామాలకు నష్టపరిహారం అందించలేదు, ఈ విషయంపై జూలై 29 సోమవారం నాడు వేలేరుపాడు తహసిల్దార్ కార్యాలయం వద్ద, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పందా, సి.పి.ఐ, సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో ( అఖిలపక్షంగా,) గోదావరివరద బాది తుల కు,ముంపు తో సంబంధం లేకుండా అన్ని గ్రామాలకు 3 వేల రూపాయలు, బియ్యం, పప్పు, నూ నే, కూ ర గాయ లు ఇవ్వాలని ధర్నా చేయడం జరిగింది. ధర్నా ఫలితంగా,కన్నా య గుట్ట, పడమర మెట్టగూడెం, నార్ల వరం కాలనీ, చాగరపల్లి, కొర్రా జుల గూడెం తదితర గ్రామాల కు నష్టపరిహారం అందజేస్తామని ఏలూరు జిల్లా కలెక్టర్ కె వెట్రి సెల్వి ఆదేశాలు జారీ చేయడం జరిగిందిని, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా రాష్ట్ర నాయకులు. ఎస్కే గౌస్ పత్రిక ప్రకటనలోతెలియజేశారు,ఆపదలో ఉన్న ప్రజల కష్టాలను, ధర్నా కార్యక్రమాన్ని కవర్ చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సహకరించిన, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరికీ పేరుపేరునా అఖిలపక్షం తరపున ధన్యవాదాలు తెలుపుతున్నట్టు ఎస్కే గౌస్ పేర్కొన్నారు,.




# వరద బాధిత కుటుంబాల అందరికీ సహాయం అందాలి

## - సిపిఐ జిల్లా సెక్రెటరీ. కృష్ణ చైతన్య

**కుక్కునూరు డివిజన్,తెలంగాణ ముచ్చట్లు :** ఇటీవల వరదల వలన వేలేరుపాడు మండలంలో నష్టపోయిన ప్రతి కుటుంబానికి వరద సహాయం అందాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముందుగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు రామణరాజు, స్థానిక నాయకులతో కలిసి వరద బాధిత గ్రామాలను మరోసారి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో మాట్లాడుతూ వరదల వలన నష్టపోయిన గ్రామాల్లో ప్రతి ఒక్కరికి సహాయం అందిందా లేదా అన్న విషయం తెలుసుకోవాలన్నారు. ఉధృతంగా ప్రవహించిన వరదల వలన ముంపు గ్రామాల ప్రజలు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఆ కుటుంబాలకు ప్రభుత్వ పూర్తి సహాయం అందాలన్నారు. కొన్ని గ్రామాలలో ముంపుకు గురైన నిత్యవసర సరుకులు, మూడు వేల నగదు అందలేదన్నారు. నష్టపోయిన వారిని ప్రభుత్వం అన్ని విధాల అందుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చిన్న సన్నకారు రైతులు నష్టపోవడం వలన తిరిగి వ్యవసాయం చేసే పరిస్థితులు లేవన్నారు. ప్రభుత్వం విత్తనాలు ఎరువులు అందించాలన్నారు. ప్రతి కుటుంబానికి న్యాయం జరిగే వరకూ సిపిఐ అండగా ఉంటుందన్నారు. వరదల వలన ఏర్పడిన విద్యుత్, మంచినీటి సమస్యలను అధికారులు పూర్తిగా పరిష్కరించాలన్నారు. పోలవరం నిర్వాసితులకు ఇప్పటికైనా ప్యాకేజీలు ఇచ్చి పునరావాసం కల్పించి ఇక్కడ నుండి తరలించాలన్నారు. ఈ ఒక్క కుటుంబానికి నష్టం చేకూరిన పోరాటాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏపీజీఎస్ జిల్లా అధ్యక్షులు కారం దారయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు సన్నెపల్లి సాయిబాబు మండల కార్యదర్శి బాడిస రాము, జిల్లా కౌన్సిల్ సభ్యులు పిట్ట ప్రసాద్, పిట్టా వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భోజన పథకాన్ని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ




**ఖమ్మం ,తెలంగాణ ముచ్చట్లు :** మధ్యాహ్న భోజనం నాణ్యత, ఆహార పదార్థాలను పరిశీలించారు. ఆనతరం విద్యార్థినులతో కలిసి కలెక్టర్ సహపంక్తి భోజనం చేశారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ భోజనాన్ని ప్రతిరోజు నిర్దేశించిన మెనూ ప్రకారంగా అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లోను పిల్లలకు ఇస్తున్న నిత్యావసర వస్తువులైన కోడిగ్రుడ్లు, పప్పు, బియ్యం తదితర వస్తువుల భద్రత విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU





## రెవెన్యూ సంబంధ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం, తెలంగాణ ముచ్చట్లు :** బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవిన్యూ అధికారులతో ధరణి, ప్రజావాణి, ధృవీకరణలు, ప్రభుత్వ భూముల పరిరక్షణ తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల స్థాయిలో రెవిన్యూ వ్యవస్థ పటిష్టంగా ఉండాలని, ప్రజల సమస్యలు మండల స్థాయిలోనే పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టాలని అన్నారు. మండలంలోని డిటి, ఆర్ఐ, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ అన్ని క్యాటగిరిలకు చట్టాలపై అవగాహన కలిగేలా శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రెవిన్యూ అధికారులకు సబ్జెక్ట్ పై పూర్తి నాలెడ్జ్ ఉండాలన్నారు. తహసీల్దార్ కార్యాలయం స్పందించలేదు అనే మాట రావద్దన్నారు. ధరణి దరఖాస్తులు సమర్పించెప్పుడు మాడ్యూల్ ప్రకారం సంబంధిత అన్ని డాక్యుమెంట్లు జతచేయాలన్నారు. డాక్యుమెంట్ల పరిశీలన పక్కాగా చేయాలన్నారు. ప్రతి దరఖాస్తు సమర్పించిన నెలలోనే పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. ప్రతి మండల తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాల్లో ధరణి సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని చెప్పారు.

## నోడల్ ఆఫీసర్ & సబ్ కలెక్టర్ ఆదేశాలు అనుసరించి

### తహాశీల్ధార్ & ఎగ్జిక్యూటివ్ మేజిస్టేట్ సయ్యద్ మౌలానా ఫాజిల్...



**వి.ఆర్.పురం, తెలంగాణ ముచ్చట్లు :** నోడల్ఆఫీసర్ & సబ్ కలెక్టర్ ఆదేశాలను! అనుసరించి,చిన్నమట్టపల్లి (1216), పెద్దట్టపల్లి(915),ములకనపల్లి (655),కుందులూరు (503),పంచాయతీలో వాటి హెబిటేషన్ లలో కార్డు దారులకు,కార్డు లేని శబరి,గోదావరి,వరద బాధిత కుటుంబాలకు 3,289 కుటుంబాల వారికి ప్రభుత్వ ప్రత్యేక ఆర్థిక సహాయం క్రింద ఒక్కొక్కకుటుంబానికి 3000/-రూపాయల చొప్పున1,00,00,000/-(కోటి రూపాయలు)అధికారుల ప్రజాప్రతినిధుల ఫ్లడ్ కమిటీ సభ్యుల సమక్షంలో పంపిణీ చేయడం జరిగిందని,తహాశీల్ధార్& ఎగ్జిక్యూటివ్ మేజిస్టేట్, సయ్యద్ మౌలానా ఫాజిల్,తెలియజేశారు.బుధవారం ఈసందర్భంగా!మాట్లాడుతూ,ఫ్లడ్ ఫ్రీ,రైస్,ఒక్కొక్క కుటుంబానికి,25 కేజీల బియ్యం,చొప్పున వడ్డిగూడెం,వరరాచంద్రాపురం, ధర్మతాళ్లగూడెం, లలో 1939 కుటుంబాలకు, రైస్ పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన వివరించారు.వీలైనంత త్వరగా!నూనె, కందిపప్పు, కూరకాయలు, ఇస్తామని ఆయన తెలిపారు. ఎవ్వరూ అధైర్య పడొద్దంటూ ఆయన విజ్ఞప్తి చేశారు. తప్పకుండా అందరికీ సమ న్యాయం జరుగుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

# బి.ఎస్.ఎన్.ఎల్ సేవలను ఆదరించండి

**- కొత్తగూడెంలో ఉద్యోగులు,సిబ్బంది ప్లే కార్డ్స్ తో బైక్ ర్యాలీ - అతి తక్కువ ధరకే టారీఫ్ ప్లాన్స్ -**
**రాబోయే రోజుల్లో బి.ఎస్.ఎన్.ఎల్ కు పూర్వవైభవం - మెరుగైన సేవలు అందిస్తాం..ఎంజీఎం జి.సుభాష్**






**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, తెలంగాణ ముచ్చట్లు : జులై 31 :**భారత ప్రభుత్వ రంగ సంస్థ అయిన భారత్ సంచార నిగం లిమిటెడ్ ( బి.ఎస్.ఎన్.ఎల్) ను ఆదరించాలని ఏజీఎం జి. సుభాష్ కోరారు. బుధవారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం లో ఉద్యోగులు, సిబ్బంది ప్లే కార్డ్స్ చేత పట్టుకొని బైక్ ర్యాలీని నిర్వహించి వినియోగదారులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ ర్యాలీ కొత్తగూడెం డి.ఈ కార్యాలయం నుంచి సెంట్రల్ పార్క్ వరకు, తిరిగి విద్యానగర్ కాలనీ బైపాస్ రోడ్డు వరకు కొనసాగింది. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏంజీఎం మాట్లాడుతూదేశంలో ప్రభుత్వ రంగ స%శీ%స్థల్లో ఒక వెలుగు వెలిగి..మొదటిస్థానంలో ఉన్న బి.ఎస్.ఎన్.ఎల్ తిరిగి పూర్వవైభవం సంతరించుకుంటుదని ఆశాభావం వ్యక్తం చేశారు.టెలికాం రంగంలోనే రారాజుగా కొనసాగి.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రైవేట్ రంగానికి ధీటుగా వినియోగదారులకు సేవలు అందిస్తూ%శీ%దన్నారు. ఇటీవల ప్రైవేట్ రంగంలోని వివిధ రకాల నెట్వర్క్ సంస్థలు తమ టారీఫ్ ప్లాన్స్ ను అమాంతం పెంచడంతో వినియోగదారుల చూపులు మరోసారి బి.ఎస్.ఎన్.ఎల్ వైపు వస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు.ఈ క్రమంలోనే అన్నీ కంపెనీల కష్టమర్ దేవుళ్లను అక్షరించేలా బి.ఎస్.ఎన్.ఎల్ ఆకర్షణీయమైన పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడం ప్రారంభించిందని, వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లి విస్తృత ప్రచారానికి శ్రీకారం చుట్టినట్లు స్పష్టం చేశారు.ప్రస్తుతం ఇతర కంపెనీలతో పోల్చుకుంటే బి.ఎస్.ఎన్.ఎల్ ట్రారీఫ్ ధర పర్వాలేదనేలా ఉన్నాయని వినియోగదారులు తెలుపుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు.పూర్తిస్థాయిలో సిగ్నల్స్,ఇంటర్నెట్ స్పీడ్,సర్వీస్ లు అందుబాటులో ఉండడం వినియోగదారులకు కలిసివచ్చే అంశంగా ఉందని అభిప్రాయాలను స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు.గత నెలరోజుల నుంచి భద్రాద్రి జిల్లాలో ఫ్రీ సిమ్ మేళా నిర్వహిస్తున్నామని దానికి అపూర్వ స్పందన లబిస్తుదన్నారు.వివిధ నెట్వర్క్ నుండి పోర్ట్ అవుట్ చేసుకొని బి.ఎస్.ఎన్.ఎల్ నెట్వర్క్ లోకి వస్తున్నట్లు తెలిపారు. ఈ మేళాలో వినియోగ దారులకు 4జి సిమ్ కార్డును ఉచితంగా అందజేసి వారుకోరుకున్న టారీఫ్ రీఛార్జ్ కే చెల్లిపులు తీసుకుంటున్నామని తెలిపారు.బిఎస్ఎన్ఎల్ సంస్థకు పూర్వవైభవం తీసుకువచ్చే దిశగా ప్రణాళిక బద్ధంగా, ఉన్నతాధికారుల సూచనలు మేరకు పనిచేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో ఎఫ్.టి.టి.హెచ్, ల్యాండ్ ఫోన్ లను ప్రజలకు మరింత చేరువ చేసే పనిలో నిమగ్నమవుతున్నారని తెలిపారు.చౌక ధరలకే తమ మొబైల్ వినియోగ దారులకు 4జి సేవలను అందిస్తుందన్నారు. వినియోగ దారులు ఈ అద్భుత అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ఈ బైక్ ర్యాలీ కార్యక్రమంలో ఎస్ డి ఓ పి బానోత్ సక్రు, ఎస్ డి ఈ మదన్ గోపాల్, షకీల్, గోపి రాజేష్, అజయ్, జె టి ఓ లాలు నాయక్, అశోక్, రామరాజు, సందీప్, గణేష్, నరేష్, అంకిత్, రమేష్, నీరజ, సైదులు, ఆఫీస్ సూపరింటెండెంట్ శివరాంజీ, జెఈ లు నూర్ మహమ్మద్, జైపాల్ రెడ్డి, మాన్ సింగ్, ఆశీర్వాదం, టెక్నీషియన్లు నిరంజన్, రాంకుమార్, నారాయణ, వెంకటేశ్వర్లు, సుజాత, సీత, బిఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఉద్యోగులు రమేష్, శ్రీనివాస్, మజీద్, విక్టర్, డేనియల్, జాన్సన్, ఫ్రాంచైజీస్ మురళి, బాలు, పాషా, యాదగిరి,బాలాజీ,నాగరాజు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

**అతి తక్కువ ధరకే టారీఫ్ ప్లాన్స్ :** బి.ఎస్.ఎన్.ఎల్ లో కేవలం రూ. 108 లకే 28 రోజుల పాటు అన్ లిమిటెడ్ మొబైల్ కాల్స్, ప్రతిరోజూ 1జి.బి డేటా, 100 ఉచిత ఎస్.ఎమ్.ఎస్ వినియోగించుకోవచ్చు.అదేవిధంగా రూ. 249 లకే 45 రోజుల పాటు అన్ లిమిటెడ్ మొబైల్ కాల్స్, ప్రతిరోజూ 2జిబి డేటా, 100 ఎన్.ఎమ్.ఎస్ ఉచితంగా పొందవచ్చు.మరెన్నో ఆఫర్లు వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయి.

# పుట్టెడు దుఃఖంతో ఉన్నాం

**- అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నాం**
**- ప్రతీ ఏటా ఈకష్టాలు పడలేం**
**- అన్నీ సమకూర్చి ఆర్ఆర్,పునరావాసం, ఇంటికి,భూమికి ఇచ్చి ఆదుకోండి**

**వి.ఆర్.పురం, తెలంగాణ ముచ్చట్లు :** శ్రీయుత గౌరవనీయులైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి... ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గారికి... వ్రాసుకున్న నిర్వాషితుల విన్నపాలు గత 15 రోజులుగా పుట్టెడు దుఃఖంతో బాధపడుతున్నాం.అనేక రకాలుగా ఆర్థికంగా నష్టపోతున్నాం, పోలవరం బ్యాక్ వాటర్ మాఊర్లను చుట్టుముట్టి, భాహ్యప్రపంచానికి దూరంగా అనేక ప్రమాదకర పరిస్థితులను దుఃఖంతో అనుభవిస్తున్నాం.మా కష్టాలు చెప్పితే తీరేవికాదు, కంటితోచూసి మనస్సుతో!ఆలో శిస్తే అప్పుడు పోలవరం ప్రాజెక్టు కోసం సర్వం త్యాగంచేసిన నిర్వా సితుల బాధలు,తెలు స్తాయి. ప్రస్తుతం పనులులేవు, చుట్టూ నీరుఉంది కాబట్టి వ్యవసాయానికి భూములు అనువుగా లేవు,నీరుతగ్గి భూములు అనువుగా ఉంటే వ్యవసాయ పనులు సీజన్ అయిపోతోంది.కూలీలకు పనులు లేవు,రైతులకు వ్యవసాయం లేదు.ఏలాబ్రతకాలి?ప్రతీ సంత్సరం ఇలాగే ఉంటే “మా”పరిస్థితి ఏంటీ? సుమారు ఏడు మండలాల ప్రజల త్యాగఫలితం.రాష్ట్రంలో ఉన్న అన్నీజిల్లాలకు త్రాగునీరు, వ్యవసాయానికి సాగునీరు,తో పాటు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆశించిన స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి.ఇన్నీచేశాం ఏం?పాపం చేశామని మాకీ కష్టాలు.ఏంతకీ పోలవరం ప్రాజెక్టునిర్మాణం,పోలవరం పూర్తి చేద్దాం,మరి నిర్వాసితులు,వద్దా!కటిక చీకటిలో దోమలకాటువల్ల విషజ్వరాలతో!ప్రాణనష్టంకూడా జరుగుతుంది.మీరే ఆలోచన చేయండి.భూములు ఇచ్చాం,ఇల్లు ఇచ్చాం,మాజీవితాలు ఇచ్చాం, ఇంకేం కావాలి!బక్కచిక్కిన మా ప్రాణాలే ఉన్నాయి. మీరు నిర్మించిన ప్రాజెక్టులో10 పదిగేట్లు మూస్తే రాత్రికి రాత్రే,కూనవరం, చింతూరు,వరరాచంద్రాపురం(వి.ఆర్.పురం)నిర్వాసితుల,ప్రాణాలతో పాటు చూడటానికి ఒక్క ఇల్లు కూడా ఉండదు.ఇది నిజం, 2022 గోదావరి వరదల్లో అప్పుడు నిర్వాసితులను పరామర్శించిన




ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు(ప్రతిపక్షంలో ఉన్నప్పుడు) మాపరిస్థితి చూశారుగా!నిర్వాసితులు చేతులు జోడించి వేడుకుంటున్నారు.మాకు వచ్చే ఆర్%ఁ%ఆర్,పునరావాసం, భూమిమి భూమి,అన్నీ ఇచ్చి ఆదుకుంటారని కోరుతున్నాం....




## సికింద్రాబాద్ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం తక్షణమే 200 కోట్ల నిధులను విడుదల చెయ్యాలి

**- లస్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్**

**సికింద్రాబాద్, తెలంగాణ ముచ్చట్లు :** బుద్ధభవన్ జంక్షన్ వద్ద ఉన్న సికింద్రాబాద్ 200 సంవత్సరాల వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన స్తుపానికి బుధవారం లస్కర్ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. 2006 జూన్ నెల లో అప్పటి ముఖ్య మంత్రివర్యులు శ్రీ రాజశేఖరరెడ్డి గారు సికింద్రాబాద్ నగరం ఏర్పడి 200 సంవత్సరాలు పూర్తి అయినా సందర్భంగా ప్రత్యేక ఏర్పాటు చేసిన వేడుకలకు అప్పటి ముఖ్యమంత్రివర్యులు శ్రీ రాజశేఖర్ రెడ్డి హాజరై సికింద్రాబాద్ కు 200 కోట్ల నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు... అయితే అనంతపురం జరిగిన ప్రమాదం లో రాజశేఖర్ రెడ్డి మరణించిన విషయం తెలిసేందే. ఈ వేడుకలు జరిగి దాదాపు 18 ఏళ్ళు పూర్తి కావస్తున్న ఇంత వరకు ఏ ప్రభుత్వాలు కూడా చిల్లి గవ్వ విడుదల చేయలేదు.ఇటీవల ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో హైదరాబాద్ నగరానికి 10వేల కోట్లు వీడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం అందులో నుంచి సికింద్రాబాద్ కు 200 కోట్లు కేటాయించి సికింద్రాబాద్ కు న్యాయం చేయాలనీ పవన్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు.... నిధుల కేటాయింపు లో సికింద్రాబాద్ కు అన్యాయం జరుగుతుందని, అందుకే ప్రత్యేక జిల్లా డిమాండ్ చేసూన్నమని ఆయన అన్నారు..

ఇటీవల విజయవాడ లో జరిగిన జయంతి వేడుకల్లో కూడా వారి ఆశయాలకు అనుగుణగంగా నడుచుకుంటానని ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి ప్రకటించారాని అందుకే గారి ఆశయాలకు అనుగుణంగా ఆయన సికింద్రాబాద్ కు ప్రకటించిన 200 కోట్ల ప్రత్యేక ప్యాకేజి ని అమలు పరచాలని ముఖ్య మంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారి కి విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# హరితవనాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




భద్రాద్రి కొత్తగూడెం, తెలంగాణ ముచ్చట్లు : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన తో కలిసి లక్ష్మీదేవి పల్లి మండలం ప్రశాంతి నగర్ గ్రామపంచాయతీ మోడల్ అంగన్వాడి మరుగుదొడ్లు, రేగళ్ల, బావోజీ నగర్ తండాల్లో ఏర్పాటుచేసిన హరితవనాలను పరిశీలించారు. ముందుగా లక్ష్మీదేవి పల్లి మండలం ప్రశాంతి నగర్ గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం కింద అంగన్వాడీ పాఠశాలలో చిన్నపిల్లలు మరియు గర్భిణీ స్త్రీలకు ఉపయోగపడే విధంగా నిర్మించిన మోడల్ మరుగుదొడ్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వనమోహత్సవంలో భాగంగా రేగళ్ల మరియు బావోజి తండాల్లో హరితవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వనమహోత్సవం కార్యక్రమం అని రాష్ట్రంలో అడవులను పెంచడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రేగళ్ల గ్రామంలో ఖాళీగా ఉన్న 12 ఎకరాల అటవీ ప్రాంతంలో 6000 మొక్కలను ఉపాధి హామీ పథకం ద్వారా నాటామని తెలిపారు. నాటిన మొక్కల్లో ఉసిరి, చింత, నేరేడు, వేప,రాగి,వెలగా, సీతాఫలం మరియు మామిడి తదితర మొక్కలు ఉన్నాయని తెలిపారు.మొక్కకు మొక్కకు మధ్యసరైన దూరము మరియు ఒక పెద్ద మొక్క తదుపరి ఒక చిన్న మొక్క ఉండే విధంగా ప్లాంటేషన్ చేయాలని అధికారులకు సూచించారు. వచ్చే బుధవారం ఉదయం 6:30 గంటలకు గ్రామంలోని యువకులతో పాటు నేను కూడా వస్తాను అందరం కలిసి నాటిన మొక్కలకు పాదులు చేద్దాం అని తగిన ఏర్పాట్లు చేయవలసిందిగా స్థానిక అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీల్లో ప్రయోగాత్మకంగా ఉపాధి హామీ పథకం ద్వారా ఒక నీటి కుంట ఏర్పాటు చేసి అజోల్లా పంపకం చేపట్టాలని సూచించారు. అనంతరం మైలారం గ్రామంలో మునగ ప్లాంటేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ ఆర్ జి ఎస్ ద్వారా మునగ పంటను వేస్తున్న వారికి అన్ని విధాలుగా ప్రోత్సాహకాలు, సబ్సిడీలు అందుతాయని తెలిపారు. రైతులు ఒక పంట మీదనే ఆధారపడకుండా సీజన్ వారీగా పంటను పండిస్తూ, ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీదేవిపల్లి, ఎంపీ ఓ, అసిస్టెంట్ ఇంజనీర్, ఏపీవో ఈజీఎస్, గ్రామపంచాయతీ సెక్రటరీ, గ్రామపంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ పథకం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి డోకురి ప్రభాకర్ రెడ్డి ఆర్థిక సాహాయం

తలకొండపల్లి, తెలంగాణ ముచ్చట్లు : రంగారెడ్డి జిల్లా తలుకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో కల్వకోలు బాబ్లు, గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం సాయంత్రం చనిపోవడం జరిగింది స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ విషయం తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకురి ప్రభాకర్ రెడ్డి కి తెలియజేసారు మానవత దృక్పథంతో డోకూరి ప్రభాకర్ రెడ్డి మృతుని కుటుంబానికి మృతుడి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ స్థానిక కాంగ్రెస్ నాయకులు మృతుడి కుటుంబానికి 3000(మూడు వేల రూపాయలు) ఆర్థిక సాహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ అజీజ్, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆరిఫ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి అబ్బాస్,సింగల్ విండో మాజీ డైరెక్టర్ తిరుమణి కృష్ణయ్య గౌడ్, నాయకులు బి శ్రీను,ఎల్ మల్లేష్,చింతకాయల లక్ష్మణ్, సయ్యద్ గౌస్,కే శ్రీశైలం, బి మల్లేష్,పివేణు,కే వెంకటయ్య,కే వేణు,కే శ్రీశైలం ,ఆఫ్తాబ్, తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సూపరింటెండెంట్ కే.రామ మోహన్ రావుకి పదవీ విరమణ సన్మానం



భద్రాద్రి కొత్తగూడెం, తెలంగాణ ముచ్చట్లు : సింగరేణి సంస్థ కార్పొరేట్ కార్యాలయము లోని ఐఆర్ విభాగంలో పని చేస్తూ దాదాపు 35 సంవత్సరాల సుధీర్ఘ సర్విసు పూర్తి చేసుకొని బుధవారం పదవి విరమణ చేస్తున్న డిప్యూటీ సూపరింటెండెంట్ కే.రామ మోహన్ రావు ని జిఎం(పర్సనల్) ఈఈ అండ్ సిఎస్ఆర్ కవితా నాయుడు మరియు పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు అభినంధిస్తూ పూల మాలలతో, శాలువా మరియు జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భముగా వారు మాట్లాడుతూ కే.రామ మోహన్ రావు 35 సంవత్సరాల సుధీర్ఘ సర్వీసులో దాదాపు 18 సంవత్సరాలు ఐఆర్ విభాగం లో పని చేసి మంచి నడవడిక, క్రమశిక్షణ, అంకిత భావంతో పని చేశారని వారి శేష జీవితం పిల్లాపాపలతో సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా గడపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎం(సోలార్) జానకి రామ్, ఏజిఎం (పర్సనల్) కే.శ్రీనివాస రావు, డిజిఎం(పర్సనల్) వైవిఎల్ వర ప్రసాద్, పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు, పర్సనల్ విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికపై అత్యాచారం.. 20 ఏళ్ల జైలు శిక్ష

### - ప్రభుత్వం బాధితురాలికి రూ. 4 లక్షలు పరిహారం చెల్లించాలని పేర్కొంది



విశాఖపట్నం జిల్లా , తెలంగాణ ముచ్చట్లు : విశాఖ ఆనంద పురం పోలీస్ స్టేషన్ పరిధిలో బాలిక పై అత్యంత కిరాతకంగా అత్యాచారా నికి పాల్పడిన ఘటనలో ముద్దాయి ఉప్పాడ గౌరీ శంకరీకు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10వేల జరిమానా విధిస్తూ పోక్సో కోర్టు తీర్పునిచ్చింది. ప్రభుత్వం బాధితురాలికి రూ. 4 లక్షలు పరిహారం చెల్లించాలని పేర్కొంది. నిందితునికి శిక్ష పడే విధంగా కృషి చేసిన అధికారులను విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత భాగ్చీ అభినందించారు.

## ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన శామీర్ పెట్ గ్రామాన్ని తుంకుంట మున్సిపాలిటీలో విలీనం చేయొద్దు: బిజెపి రాష్ట్ర నాయకుడు విలాసాగరం సుదర్శన్



శామీర్ పేట్, తెలంగాణ ముచ్చట్లు :తుంకుంట మున్సిపాలిటీ లో శామీర్ పెట్ గ్రామాన్ని విలీనం చేస్తామని ఊహాగానాలు వినిపిస్తున్న నేపథ్యంలో తమ గ్రామాన్ని తుంకుంట మున్సిపాలిటీలో విలీనం చేయొద్దని రాష్ట్ర బిజెపి నాయకుడు విలాసాగరం సుదర్శన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా పరిధిలో ఉన్న గ్రామాలను మున్సిపాలిటీగా మార్చుతున్న నేపథ్యంలో ఎన్నో ఏండ్ల చరిత్ర కలిగిన తమ గ్రామాన్ని తుంకుంట మున్సిపాలిటీలో విలీనం చేస్తారని ఊహాగానాలు వస్తున్న నేపథ్యంలో తమ గ్రామాన్ని కొత్త మున్సిపాలిటీగా అవతరించే విధంగా చూడాలని కలెక్టర్ కు వినతి పత్రం అందజేస్తామని అని అన్నారు. ప్రభుత్వం ఈ చర్యను వెంటనే మానుకొని తమ వినతిని పరిగణలోకి తీసుకోని చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ నర్ల రమేష్ యాదవ్, వజ్జల మురళి, బిజెపి నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి ఆలయంలో అన్నదానం




శామీర్ పేట్, తెలంగాణ ముచ్చట్లు : తూంకుంట మున్సిపాలిటి పరిదిలోని ఉప్పర్పల్లిలో పెద్దమ్మతల్లి ఆలయంలో బుధ వారం అన్నదానం చేశారు. పెద్దమ్మతల్లి అమ్మవారికి ఉదయం నుంచే భక్తులు అర్చనలు, అభిషేకాలు అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించారు. మహిళలు అమ్మవారికి ఒడి బియ్యం పోసి తమ మొక్కులను తీర్చుకున్నారు. సిద్దిపేట జిల్లా ములుగు మండలం కొట్యల్ గ్రామా మాజీ సర్పంచ్ గంగిశెట్టి గణేష్ గుప్తా, ఉప్పరపల్లి గ్రామానికి చెందిన వల్లపు రామచందర్, ఉపేందర్ రాధికలుఅన్నదానం చేశారు. ఆలయ నిర్వహకులు అన్నదాతలనుశాలువాతో ఘనంగా సన్మానిం చారు. అన్నదాన కార్యక్రమంలో రాజీవ్ రహదారిపై వెళ్లే భక్తులు, గ్రామానికి చెందిన భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. అనంతరం అన్నదాతలకు ఆలయ కమిటి నిర్వాహకులు ఘనంగా సన్మానం చేశారు.

## పదవి విరమణ పొందిన ఉద్యోగి, ఘనంగా సన్మానం

తలకొండపల్లి, తెలంగాణ ముచ్చట్లు : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిషత్ సూపర్డెంట్ శ్యామసుందర్ రావు పదవి విరమణ సందర్భంగా దేవకి గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికై హాజరై వారిని సన్మానించిన బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్,శ్రీనివాస్ యాదవ్,మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ కార్యక్రమంలో ఎంపి.డి.ఓ శ్రీకాంత్,ఎం.పి.ఓ రఘు,ఏ.ఓ రాజు,మాజీ సర్పంచ్ లు దశరథ్ నాయక్,మోహన్ రెడ్డి,బోస్ వెంకటయ్య,విజయ్ రెడ్డి, లింగం గౌడ్,భాస్కర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ రాములు, పాత్రికేయులు వెంకట్ రెడ్డి,విష్ణువర్ధన్ యాదవ్,శంకర్, చంద్రకుమార్,రాజు,శేఖర్ తదితరులు పాల్గొన్నారు..

## పదవి విరమణ పొందుతున్న బి.వి.ఎస్ శర్మ కి సన్మానం




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, తెలంగాణ ముచ్చట్లు : కొత్తగూడెం ఏరియా జిఎం ఆఫీస్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్ నందు బుధవారం పదవీ విరమణ పొందుతున్న బి.వి.ఎస్ శర్మకి సన్మానం కార్యక్రమంను నిర్వహించారు. కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు అధ్యక్షతన డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్)జి. వెంకటేశ్వర రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పదవి విరమణ పొందుతున్న బి.వి.ఎస్ శర్మ కి పుష్పగుచ్ఛంతో మరియు శాలువాలతో కొత్తగూడెం ఏరియాలోని అధికారులు, జిఎం కార్యాలయంలోని అధికారులందరూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బి.వి.ఎస్ శర్మ, డి.జి.ఎం. (ఎం.వి.టి.సి) కంపెనీకి చేసిన సేవను గురించి కొనియాడారు. ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా జిఎం తో పాటు ఎస్.ఓ.టు జిఎం జి వి కోటిరెడ్డి, ఎజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, ఎజిఎం (ఫైనాన్స్) కే. హన సుమలత, డీజీఎం (ఐ ఈ డి) ఎన్. యోహాను, జీకేఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం శ్రీ రమేష్, అధికారులు పాలడుగు శ్రీనివాస్, కే.వి.ఆర్ . ప్రకాశ్, కరీముల్లా, వి.మధుకర్, తోట సత్యనారాయణ, ఎస్. సదానందం, ఎస్. శ్రీ రామచంద్ర మురళి, మదన్మోహన్, బి మాధవ్, ఎ. ఉపేందర్ బాబు, అనిల్, బి శంకర్, శేషశ్రీ, ఎం. శ్రావణ్ కుమార్, జి.సంఘ మిత్ర, ఇతర అధికారులు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫ్లడ్ కంట్రోల్ రూమ్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




భద్రాద్రి కొత్తగూడెం, తెలంగాణ ముచ్చట్లు : ఐ డి ఓ సి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన గోదావరి వరదల కంట్రోల్ రూమ్ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కంట్రోల్ రూమ్ లో నిర్వహిస్తున్న సేవలు గురించి అక్కడున్న సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంట్రోల్ రూమ్ ద్వారా వరద ప్రవాహం కి సంబంధించిన పూర్తి వివరాలు ప్రజలకు తెలియజేస్తూ వారిని అప్రమత్తం చేయాలని సూచించారు. కంట్రోల్ రూమ్ కు వచ్చిన ప్రతి ఒక్క ఫిర్యాదు పై తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## సర్వసభ్య సమావేశం విజయవంతం





కేశంపేట్, తెలంగాణ ముచ్చట్లు : కేశంపేట్ మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో సమాఖ్య సర్వ సభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల ప్రత్యేక అధికారి రాజా రత్నం , డీఆర్డీఏ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఐబీ స్వర్ణ లత హాజరు అయ్యారు. ప్రత్యేక అధికారి మాట్లాడుతూ.. మహిళలు వనమహోత్సవం లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అదే విధంగా మహిళా శక్తి కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సమావేశంలో మండల ఇంచార్జి ఎంపిడివో రవి చంద్ర కుమార్ రెడ్డి , మండల డిఆర్డీఏ ఎపియం భగవంతు , సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య లక్ష్మి , కార్యదర్శి సుగుణమ్మ , కోశాధికారి గీత , సిబిఓ ఆడిటర్ యాదగిరి , సీసీ లు , వివోఏ లు , వివిధ గ్రామాల అధ్యక్ష, కార్యదర్శి లు పాల్గొన్నారు .

# సినిమా న్యూస్



## ఈ ప్లాన్ క్లిక్కయితే.. రాజా సాబ్ 1000 కోట్లు గ్యారెంటీ



డార్లింగ్ ప్రభాస్ కల్కి 2898ఏడీ మూవీ ఇప్పటికే వరల్డ్ వైడ్ గా 1100 కోట్లకు పైగా కలెక్షన్స్ అందుకొని రికార్డ్ స్థాయి వసూళ్ల దిశగా దూసుకుపోతోంది. లాంగ్ రన్ లో ఈ సినిమా ఎన్ని రికార్డులు బ్రేక్ చేస్తుందా అనేది తెలియాల్సి ఉంది. ఇదిలా ఉంటే ప్రభాస్ నుంచి నెక్స్ట్ రాబోయే 'ది రాజా సాబ్' సినిమా సందడి మొదలు కాబోతోంది. తాజాగా ఈ సినిమా గ్లింప్స్ ని ప్రేక్షకుల ముందుకి తీసుకొచ్చారు. దీనికి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ గ్లింప్స్ లో డార్లింగ్ ప్రభాస్ చాలా హ్యాండ్సమ్ గా ఉన్నాడనే మాట వినిపిస్తోంది. చాలా రోజుల తర్వాత డార్లింగ్ ప్రభాస్ ని ఈ చిత్రంలో రొమాంటిక్ లుక్ లో ప్రేక్షకులు చూస్తున్నారు. ఈ గ్లింప్స్ తో ది రాజా సాబ్ సినిమాపై ఎక్స్పెక్టేషన్స్ పెరిగిపోయాయి. మారుతి ఈ మూవీతో ఏదో మాయ చేయబోతున్నాడని ఫ్యాన్స్ బలంగా నమ్ముతున్నారు. ఏప్రిల్ 10, 2025న రాజా సాబ్ మూవీ థియేటర్స్ లోకి రానున్నట్లు అఫీషియల్ గా కన్ఫామ్ చేశారు. నిజానికి ఈ చిత్రాన్ని ముందుగా ఈ ఏడాది డిసెంబర్ లో ప్రేక్షకుల ముందుకి తీసుకొస్తారని భావించారు. ఒకవేళ కుదరకుంటే 2025 సంక్రాంతి కానుకగా రిలీజ్ చేసే ఛాన్స్ ఉందని అంచనా వేశారు. అయితే చిత్ర యూనిట్ మాత్రం వేరే విధంగా ఆలోచించింది. అందుకే ఏప్రిల్ 10న సమ్మర్ హాలిడేస్ కలిసి వచ్చే విధంగా ది రాజా సాబ్ రిలీజ్ డేట్ ని కన్ఫర్మ్ చేసింది. ఏప్రిల్ నెలలో అంటే ఆల్ మోస్ట్ స్కూల్స్, కాలేజీలకు సమ్మర్ సెలవులు మొదలైపోతాయి. సమ్మర్ హాలిడేస్ ఆరంభంలోనే ఈ సినిమా థియేటర్స్ లోకి రాబోతోంది.

## సోఫియా గ్లామర్ ట్రీట్ కుర్రాళ్లు క్లీన్ బౌల్డ్



సోఫియా చౌదరి.. ఈ పేరు ఎక్కడో విన్నట్లు అనిపిస్తుంది కదా. సూపర్ స్టార్ మహేష్ బాబు వన్ నేనొక్కడినే మూవీలో హీరోయిన్ గా నటించింది ఆ అమ్మడు. లెక్కల మాస్టర్ సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఆ సినిమాలో మహేష్ సరసన ఆడిపాడింది. ఇద్దరి మధ్య కెమిస్ట్రీ బాగా సెట్ అయింది. లండన్ బాబు సాంగ్ సూపర్ హిట్ అయింది. కానీ మూవీ మాత్రం అనుకున్నంత స్థాయిలో హిట్ కాలేకపోవడం వల్ల కొత్త అవకాశాలు అందుకోలేదు సోఫియా చౌదరి. ఆ మధ్య బిగ్ బాస్ సీజన్-14లో కంటెస్టెంట్ గా పార్టిసిపేట్ చేసింది. కానీ ఆమె కెరీర్ ట్రాక్ లోకి రాలేదు. అయితే సోషల్ మీడియాలో సోఫియా చాలా యాక్టివ్ గా ఉంటోంది. తనదైన గ్లామర్ తో అలరిస్తుంటోంది. కొత్త కొత్త పిక్స్ పోస్ట్ చేస్తూ సందడి చేస్తుంటోంది. సినిమాల్లో ఛాన్సులు రాకపోయినా.. మంచి ఛరిష్మానే మెయింటైన్ చేస్తోంది అమ్మడు. ఎప్పటికప్పుడు ఫోటోలు షేర్ చేస్తూ.. ఫాలోవర్స్ ను పెంచుకుంటూ దూసుకుపోతోంది సోఫియా చౌదరి. తాజాగా కొత్త పిక్స్ షేర్ చేసింది సోఫియా. ప్రస్తుతం వెకేషన్ లో ఉన్న అమ్మడు.. అక్కడ ఎంజాయ్ చేస్తూ దిగిన పిక్స్ ను పోస్ట్ చేసింది. క్రేజీ మోడ్రన్ డ్రెస్ లో అదరగొట్టింది. గ్లాసెస్ పెట్టుకుని స్పెషల్ ఆర్నమెంట్స్ తో ఎట్రాక్ట్ చేసింది. ఓరగా చూస్తూ నెట్టింట సెగలు రేపుతోంది. తన అందాలతో హీట్ పుట్టిస్తోంది. క్లీవేజ్ గ్లామర్ తో అందరినీ ఫిదా చేస్తోంది. ప్రస్తుతం సోఫియా చౌదరి లేటెస్ట్ పిక్స్ నెట్టింట తెగ చక్కర్లు కొడుతున్నాయి. అమ్మడి పిక్స్ కు లైకుల వర్షం కురిపిస్తున్నారు నెటిజన్లు. హైలెట్ పిక్స్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. అయితే రీసెంట్ గా మహేష్ బాబుతో మరో సినిమాలో నటించాలని ఉందని చెప్పింది అమ్మడు. ఓ పాత్రలో లేకుంటే పాటలో అయినా కలిసి పనిచేయాలని కోరుకుంటున్నట్లు తెలిపింది. మహేష్‌తో పనిచేయడం అద్భుతమైన అనుభవమని పేర్కొంది. మరి సోఫియాకు మహేష్ తో లేక టాలీవుడ్ లో ఏమైనా ఓ ఛాన్స్ వస్తుందేమో చూడాలి.

## అటువంటి పాత్రలకే రెడీ అంటున్న దేవర బ్యూటీ



అతిలోక సుందరి శ్రీదేవి కూతురుగా సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టిన జాన్వీ కపూర్ బాలీవుడ్ లో స్టార్ హీరోయిన్గా కొనసాగుతోంది. ఎన్టీఆర్ నటిస్తున్న దేవర చిత్రంలో హీరోయిన్గా తెలుగు తెరకు పరిచయమైన ఈ ముద్దుగుమ్మ సినిమా విడుదలకు ముందే మెగా పవర్ స్టార్ పక్కన మరొక సినిమాకి చాన్స్ కొట్టేసింది. తాజాగా ఆమె నటించిన 'ఉలఝ్'మూవీ ఆగస్టు రెండున ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధంగా ఉంది. ఈ నేపథ్యంలో ఇచ్చిన ఇంటర్వ్యూలో జాన్వీ తనకు నచ్చిన సినిమాల గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. తన జీవితంలో సవాలతో కూడిన పాత్రలకు ప్రాధాన్యత ఇస్తానని ఈ బ్యూటీ కుండ బద్దలు కొట్టి చెప్పేసింది.. అంతేకాదు ఆమె జీవితమంతా నటనకే అంకితం అంటూ తొలి సినిమా నుంచి ఇప్పటివరకు ఎన్నో విషయాలు నేర్చుకుంటూ అంచలంచలుగా ముందుకు వెళ్తున్నాను అని స్పష్టం చేసింది. అందరిలాగా గ్లామర్ తో కూడిన కమర్షియల్ సినిమాలు చేస్తోంది.. మరోపక్క లేడీ ఓరియంటెడ్ పెక్యులర్ మూవీస్ కి కూడా సిద్ధంగా ఉంది. కమర్షియల్ సినిమాలు ,గ్లామర్ షోలు అతి తక్కువ సమయంలో విజయాన్ని తీసుకువస్తాయి. కానీ రిస్క్ తో కూడిన పాత్రలు చేస్తేనే కదా మనం ఏంటో తెలుస్తుంది అంటుంది ఈ బ్యూటీ. 'రిస్క్ తో కూడిన పాత్రలో ఉన్న సినిమాలలో నా నటన చూసి ప్రేక్షకులు ఆశ్చర్యపోవాలి అని భావిస్తాను. అందుకే చిన్న సినిమాలనే ఎంచుకుంటున్నాను. ప్రతి సినిమాలో దర్శకుడు నా నుంచి ఏమి కోరుకుంటారో అది 100% ఇవ్వడానికి ప్రయత్నిస్తాను.. ఇప్పటివరకు నేను నా కెరీర్లో రెండు హైరిస్క్ సినిమాలను ఎంచుకున్నాను.. వాటిలో విడుదల కాబోతున్న 'ఉలఝ్' ఒకటి. ఈ మూవీ ని ప్రేక్షకులు ఆదరిస్తారని ఆశిస్తున్నాను.'అని ఈ బ్యూటీ ఇంటర్వ్యూలో చెప్పింది. నిన్న మొన్నటి వరకు దేవర షూటింగ్లో చాలా బిజీగా ఉన్న జాన్వీ.. ప్రస్తుతం తన సరికొత్త మూవీ ప్రమోషన్స్ లో పాల్గొంటున్నారు. ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా బాలీవుడ్ నుంచి దేశభక్తి చిత్రాలు విడుదలవుతూ ఉంటాయి. జాన్వీ నటించిన 'ఉలఝ్'మూవీ కూడా దేశభక్తి కథాంశం తో సాగుతుంది. ఇండియన్ ఫారెన్ సర్వీస్ నేపథ్యంలో సాగే ఒక థ్రిల్లర్ మూవీ గా ఇది ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇప్పటికే విడుదలైన ట్రైలర్ చిత్రంపై అంచనాలను బాగా పెంచింది.

## ఆ హీరో కొడుక్కి కీర్తి సురేష్ రిలేషన్..!



న్యాచురల్ స్టార్ నానితో కీర్తి సురేష్ రెండు సినిమాల్లో నటించింది. మొదట నేను లోకల్ లో నటించిన ఈ ఇద్దరు మళ్లీ దసరాలో కలిసి నటించారు. నాని, కీర్తి సురేష్ అంటే ఆ సినిమా హిట్ అనేలా సెంటిమెంట్ ఏర్పరచుకున్నారు. ఐతే నాని తో సినిమాలు చేస్తున్న టైం లో అతని ఫ్యామిలీతో ముఖ్యంగా నాని కొడుకు అర్జున్ తో కీర్తి సురేష్ చాల క్లోజ్ అయ్యిందట. ఇదే విషయాన్ని ఆమె రీసెంట్ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. జున్ను తనని అత్త అని పిలుస్తాడు.. తనకు హ్యాపీ బర్త్ డే చెప్పినప్పుడు మిస్ యు.. సీ యూ అనే మాటను ముద్దుగా మూసీ సుయీ అంటూ చెబుతాడని. ఎప్పుడైనా తనకు లో అనిపించినప్పుడు ఆ వాయిస్ ఓవర్ వింటానని చెప్పింది కీర్తి సురేష్. ఎప్పుడు హైదరాబాద్ వెళ్లినా జున్ను దగ్గరకు వెళ్తానని కీర్తి సురేష్ చెప్పింది. ప్రస్తుతం కీర్తి సురేష్ నాని ఫ్యామిలీ గురించి ముఖ్యంగా ఆ హీరో తనయుడు అర్జున్ గురించి చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఇక కీర్తి కెరీర్ విషయానికి వస్తే బాలీవుడ్ లో ఈమధ్యనే వరుస సినిమా ఆఫర్లు అందుకుంటున్న అమ్మడు. అక్కడకు వెళ్లాక గ్లామర్ డోస్ పెంచిందన్న టాక్ వినిపిస్తుంది.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**
**TELTEL12273** Website : www.telanganamuchatlu.in “Mail I'd: telanganamuchatlu.in@gmail.com